జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 287 విశాఖపట్నం | శనివారం 03 జులై 2021 | 8 పేజీలు | వెల : 5.00

# మనీ మ్యాజిక్‌తో నిర్మలమ్మ...!



గత ఏడాది కరోనా విజృంభించినప్పుడు దేశం కోలుకోవడానికి ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భారీ ఉద్దీపన ప్యాకేజీ ప్రకటించారు. దాని విలువ 21 లక్షల కోట్ల రూపాయలు. అమెరికాతో సమానంగా మన దేశ స్థూల జాతీయోత్పత్తిలో పదిశాతం పైగా కేటాయించామన్నారు. కరోనా నుంచి బయటపడేయడానికి ఈ మొత్తం వినియోగిస్తున్నామని చెప్పుకొచ్చారు. రెండో విడత కరోనా వ్యాప్తి తర్వాత మళ్లీ మరో ప్యాకేజీతో నిర్మలా సీతారామన్ ప్రజల ముందుకు వచ్చారు. ఇప్పుడు దాని విలువ ఆరు లక్షల ముప్పైవేల కోట్ల రూపాయలు. దీంతో మళ్లీ ప్రజలు బాగుపడతారు. దేశం గట్టున పడుతోందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. నిజానికి మొదటి విడత కంటే ఈ దఫా ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. ప్రాణ నష్టమే కాకుండా సంపద నష్టం కూడా గతంతో పోలిస్తే చాలా ఎక్కువ. మొదటి దశలో చికిత్సలపై ఎక్కువగా ప్రభుత్వమే బాధ్యత తీసుకుంది. ప్రజలపై అతి తక్కువ భారం పడింది. కరోనా గురించి పూర్తి అవగాహన లేకపోవడం వల్ల ప్రయివేటు ఆసుపత్రులు చికి?త్స అందించడానికి ముందుకు రాలేదు. దాంతో ప్రజలు అప్పులు చేసి మరీ ఆరోగ్యానికి వెచ్చించాల్సిన అవసరం లేకుండా పోయింది. ఈసారి కరోనా గుట్టుమట్టు తెలియడంతో ప్రయివేటు ఆసుపత్రులు ప్రజల నిస్సహాయతను సొమ్ము చేసుకోవడానికి ఎగబడ్డాయి. అందినకాడికి కార్పొరేట్ రూపంలో దోచుకున్నాయి. ప్రభుత్వం చాలా వరకూ ప్రేక్షక పాత్ర పోషించింది. అందుకే ఈసారి ప్రజలు అప్పుల్లో కూరుకుపోయారు. చికిత్స పేరిట తల తాకట్టు పెట్టి రుణాలు తెచ్చుకున్నారు. ఈ సమయంలో ప్రకటించిన ప్యాకేజీ వాస్తవరూపంపై చర్చ మొదలైంది.ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ మనీ మహేంద్ర జాలమని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఇందులో ప్రజలకు నేరుగా అందించే మొత్తం 55వేల నుంచి 70 వేల కోట్ల రూపాయల మధ్యలో ఉంటుందని వ్యాపార పత్రికలు, రేటింగ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. మిగిలిన అయిదున్నర లక్షల కోట్ల రూపాయలు వివిధ మార్గాల్లో బ్యాంకులు అందచేసే రుణాలుగానే తేల్చి చెబుతున్నారు. తొలిదశలో ప్యాకేజీని తిమ్మిని బమ్మిని చేసినట్లుగానే ఈ సారి మరోసారి మాయ చేస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. రొటీన్ గా జరగాల్సిన రుణ కార్యక్రమాలను ఏకమొత్తంగా విధాన ప్రకటనగా చూపుతూ ప్రభుత్వం ప్రచారం పొందుతుందనే వాదన వినవస్తోంది. నిజానికి ఇటువంటి విపత్కర సమయాల్లో ఏ ప్రభుత్వమైనా నేరుగా ప్రజలకు అందించే నగదు సాయంపై దృష్టి పెట్టాలి. దేశంలో రెండు నెలలపాటు వ్యాపార, ప్రయివేటు ఉద్యోగ కార్యకలాపాలు స్తంభించిపోయాయి. అసంఘటితరంగం మొత్తం అస్తవ్యస్తమైపోయింది. తాజా గా ప్రకటించిన ప్యాకేజీలో కంపెనీలు, పెద్ద వ్యాపారాలకు రుణాలిచ్చే కార్యక్రమం చేస్తామంటున్నారు. ప్రజల కొనుగోలు శక్తి క్షీణించిన దశలో ఉత్పత్తి ని పెంచుకునేందుకు అప్పులు ఎవరు తీసుకుంటారనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఒకవేళ ప్రభుత్వ గ్యారంటీతో డబ్బులు వస్తున్నాయని కొందరు ముందుకు వచ్చినా దుర్వినియోగం చేసేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. సామాన్య ప్రజలకు , మధ్యతరగతి , పేద వ్యాపారులకు, నిర్మాణ రంగంలోని కూలీలకు ఒరిగేదేమీ ఉండదు.నిజానికి గడచిన ప్యాకేజీలు ఎంతవరకూ అమలయ్యాయనే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దాచి పెడుతోంది. ఇప్పుడు ప్రకటించిన దానిపై ప్రజలకు నమ్మకం ఏర్పడాలంటే కనీసం గత ఏడాది ఉద్దీపనపై స్పష్టత అవసరం. అప్పటి ప్యాకేజీ వల్ల ఏయే వర్గాలకు ఎంతమేరకు ప్రయోజనం సమకూరింది. అందువల్ల ప్రభుత్వంపై పడిన భారమెంత? బ్యాంకులు అందించిన మొత్తమెంత? ఇటువంటి గణాంకాలు ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటి చెబుతాయి. అయితే ప్యాకేజీలు ఎప్పటికప్పుడు పరగడుపున పడుతున్నాయి. ప్రజలు పెద్దగా జ్ఞాపకం పెట్టుకోరనే విషయం ప్రభుత్వాలకు అలుసుగా మారింది. నిజానికి గత ప్యాకేజీల్లో అమలైంది నలభై శాతం లోపుగానే ఉందని బ్యాంకింగ్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అందులో ప్రభుత్వంపై పడిన భారం రెండు లక్షల కోట్ల రూపాయల లోపుగానే ఉంది. భారత గోదాముల్లో దాదాపు ఏడు కోట్ల టన్నుల ధాన్యాలు మగ్గుతున్నాయి. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో వాటిని పంపిణీ చేసి కూడా ప్రభుత్వం ఆర్థిక లెక్కల్లో చెప్పేసి **(మిగతా 2లో..)**

# అ 'క్రమాన్ని' ఆపండి:జగన్

**కృష్ణా జలాలపై బోర్డు ఆదేశాలు తెలంగాణ బేఖాతర్..**

**ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం వైఎస్ జగన్ లేఖ**

**ఒప్పందాలు, ప్రోటోకాల్, కనీస నీటి మట్టాన్ని పట్టించుకోకుండా ఏకపక్షంగా విద్యుదుత్పత్తి**

**అక్రమంగా వాడుకున్న నీటిని ఆ రాష్ట్ర కోటా కింద లెక్కించండి**

**శ్రీశైలం ఎప్పటికప్పుడు ఖాళీ అవుతుండటంతో కరువు సీమలో తాగు, సాగునీటికి కటకట**

**చెన్నైకి తాగునీరు ఇవ్వలేని పరిస్థితి**

**ఉమ్మడి ప్రాజెక్టులకు సీఐఎస్ఎఫ్ బలగాలతో భద్రత కల్పించండి**

**దిగువ రాష్ట్రమైన ఏపీ ప్రయోజనాలను కాపాడండి**



అమరావతి: కృష్ణా జలాలపై తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాలపై తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. కృష్ణా బోర్డు అనుమతి లేకుండా విద్యుదుత్పత్తి చేయకుండా తెలంగాణ సర్కార్‌ను నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సర్కార్ అక్రమంగా వినియోగించిన నీటిని ఆ రాష్ట్ర **(మిగతా 2లో..)**

**"జల విద్యుదుత్పత్తి కోసం నీటిని వాడుకోవద్దని కృష్ణా బోర్డు జారీ చేసిన ఆదేశాలను తెలంగాణ సర్కార్ బుట్టదాఖలు చేసింది. ప్రాజెక్టుల నిర్వహణ నియమావళి (స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోటోకాల్), ఒప్పందాలను తుంగలో తొక్కి ఏకపక్షంగా, అక్రమంగా నీటిని వాడుకుంటూ విద్యుదుత్పత్తి చేస్తోంది. ఇది అంతరాష్ట్ర సంబంధాలను దెబ్బ తీస్తోంది. దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ హక్కులకు విఘాతం కల్పిస్తోంది. తెలంగాణ సర్కార్ యథేచ్ఛగా విద్యుదుత్పత్తి చేస్తుండటం వల్ల శ్రీశైలం ప్రాజెక్టులో నీటి మట్టం పెరగక తీవ్ర దుర్భిక్ష ప్రాంతాలైన రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు తాగు, సాగునీరు, చెన్నైకి తాగునీటిని సరఫరా చేయలేని దుస్థితి నెలకొంది"**

**ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి జగన్ లేఖ**

# బీసీలకు న్యాయం జరిగేవరకు పోరాడుతాం: ఆర్. కృష్ణయ్య



గుంటూరు,జులై 02, ప్రజాపాలన ప్రతినిధి: బీసీలకు న్యాయం జరిగేవరకు కోర్టులో పోరాడుతామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. గుంటూరు పర్యటనలో భాగంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. ' బీసీలకు రిజర్వేషన్ కావాలని రాజ్యసభలో బిల్లు పెట్టిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే. జనాభా లెక్కల్లో బీసీలను విడిగా లెక్కించి రిజర్వేషన్ ప్రకియలో.. న్యాయం చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం' అంటూ తెలిపారు.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY · SNEHA CLUB · SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com



# కేఆర్ఎంబీ చెప్పినా తెలంగాణ వినడం లేదు: సజ్జల

అమరావతి: జల వివాదం విషయంలో కృష్ణా మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) చెప్పినా తెలంగాణ వినడం లేదని అందుకే సీఎం వైఎస్ జగన్ కేంద్రానికి లేఖ రాయాల్సి వచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సమస్యను సామరస్య **(మిగతా 2లో..)**

# గుంటూరు యువతి అరుదైన ఘనత

## అంతరిక్షంలోకి అడుగుపెట్టబోతున్న తెలుగు యువతి 'వర్జిన్ గెలాక్టిక్' వ్యోమనౌకలో శిరీష బండ్ల



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన శిరీష బండ్ల అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. అంతరిక్ష వాణిజ్య యాత్రల కోసం బ్రాన్సన్ సంస్థ సిద్దం చేసిన' వర్జిన్ గెలాక్టిక్ యూనిటీ' అనే ప్రత్యేక వ్యోమనౌక ద్వారా అంతరిక్షంలో అడుగు పెట్టేందుకు సిద్ధమవుతోంది. కల్పనా చావ్లా, ఇండియన్ అమెరికన్ సునీతా విలయమ్స్ తరువాత అంతరిక్షంలోకి అడుగుపెట్టబోతున్న భారతీయ సంతతి మహిళల సరసన చేరారు. అలాగే ఈ ఘనత సాధించిన తొలి తెలుగు తేజం. రెండవ భారతీయ మహిళ, నాల్గవ భారతీయురాలు కూడా. అమెరికాకు చెందిన ప్రముఖ ప్రైవేట్ అంతరిక్షయాన సంస్థ వర్జిన్ గెలాక్టిక్ ఈ వ్యోమనౌకను నింగిలోకి పంపనుంది. ఇందులో సంస్థ అధిపతి సర్ రిచర్డ్ బ్రాన్సన్‌తోపాటు ఐదుగురు ప్రయాణికులు ఉంటారు. వీరిలో సంస్థ ఉపాధ్యక్షురాలు, తెలుగు యువతి శిరీష? కూడా చోటు సంపాదించుకోవడం విశేషంగా నిలిచింది. రిచర్డ్ బ్రాన్సన్‌తో కలిసి హాబ్‌నాబ్ చేయటం! గర్వించదగ్గ విషయమంటూ శిరీష బంధువు రామారావు కన్నెగంటి సంతోషం వ్యక్తం చేశారు. 'వర్జిన్ గెలాక్టిక్' వ్యోమనౌకలో బ్రాన్సన్‌తో కలిసి ఆరుగురితో యూనిటీ 22 టెస్ట్ ఫ్లైట్ జూలై 11, గురువారం సాయంత్రం న్యూ మెక్సికో నుండి బయలు దేరుతుందని కంపెనీ ప్రకటించింది.అంతరిక్ష ప్రయాణాల కోసం గత వారంలో వర్జిన్ గెలాక్టిక్ అమెరికాకు చెందిన ది ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అనుమతులు సాధించిన సంగతి తెలిసిందే. ఈ రాకెట్‌లో **(మిగతా 2లో..)**

# అ'క్రమాన్ని' ఆపండి:జగన్

(మొదటిపేజీ తరువాయి)

కోటా కింద పరిగణించాలని కోరారు. కృష్ణా బోర్డు పరిధిని తక్షణమే ఖరారు చేసి ఉమ్మడి ప్రాజెక్టులకు సీఐఎస్ఎఫ్ బలగాలతో భద్రత కల్పించి ఆంధ్రప్రదేశ్ హక్కులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రధానికి సీఎం వైఎస్ జగన్ గురువారం లేఖ రాశారు. ఇవే అంశాలను వివరిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు కూడా లేఖ రాశారు. ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి జగన్ రాసిన లేఖలో ప్రధానాంశాలు ఇవీ..

**తాత్కాలిక ఏర్పాట్లు..**

కృష్ణా జలాల వినియోగంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు తలెత్తకుండా విభజన చట్టం సెక్షన్%--%85 ప్రకారం కేంద్ర ప్రభుత్వం కృష్ణా బోర్డును ఏర్పాటు చేసింది. కానీ ఇప్పటిదాకా బోర్డు పరిధి, నిర్వహణ నియమావళిని ఖరారు చేయలేదు. ప్రాజెక్టుల నిర్వహణకు తాత్కాలిక ఏర్పాట్లు చేసింది. శ్రీశైలం, పులిచింతల, ప్రకాశం బ్యారేజీలను ఆంధ్రప్రదేశ్.. జూరాల, నాగార్జునసాగర్‌లను తెలంగాణ ప్రభుత్వాలు నిర్వహించేలా ఏ రాష్ట్ర భూభాగంలో ఉన్న విద్యుదుత్పత్తి కేంద్రాలను ఆ రాష్ట్రం నిర్వహించుకునేలా తాత్కాలిక ఏర్పాట్లు చేసింది.

**బోర్డు ఆదేశాలను లెక్క చేయకుండా..**

నీటి వాటాల పంపిణీపై 2015 జూలై 18, 19న కేంద్ర జలవనరుల శాఖ అదనపు కార్యదర్శి అధ్యక్షతన రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రానికి కేడబ్ల్యూడీటీ%--%1 కేటాయించిన 811 టీఎంసీల్లో ఆంధ్రప్రదేశ్‌కు 512, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయిస్తూ తాత్కాలిక సర్దుబాటు చేసింది. తాత్కాలిక సర్దుబాటు మేరకు జలాలను పంపిణీ చేయడానికి కృష్ణా బోర్డు సభ్య కార్యదర్శి అధ్యక్షతన ఇరు రాష్ట్రాల ఈఎన్‌సీలు సభ్యులుగా త్రిసభ్య కమిటీని కేంద్రం ఏర్పాటు చేసింది. నీటి లభ్యత, రెండు రాష్ట్రాల ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకుని త్రిసభ్య కమిటీ సిఫార్సుల ఆధారంగా నీటి కేటాయింపులు చేస్తూ కృష్ణా బోర్డు ఉత్వర్వులు జారీ చేసింది. సంబంధిత రాష్ట్రాల ప్రాజెక్టుల అధికారులు వీటిని అమలు చేయాలి. ప్రాజెక్టులోకి వచ్చే ప్రవాహాలు, నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ లభ్యతగా ఉన్న నీటిని దామాషా పద్ధతిలో ఇరు రాష్ట్రాలకు పంపిణీ చేయాలి. కానీ తెలంగాణ సర్కార్ కృష్ణా బోర్డు ఉత్తర్వులను తుంగలో తొక్కి అక్రమంగా నీటిని వాడుకుంటూ ఆంధ్రప్రదేశ్‌ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది.

**కనీస మట్టం లేకున్నా విద్యుదుత్పత్తి..**

శ్రీశైలం ప్రాజెక్టు తొలుత హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టే. కానీ కాలక్రమంలో ఉమ్మడి రాష్ట్రంలోనే తాగు, పారిశ్రామిక, సాగునీటి అవసరాలు తీర్చే బహుళార్థక సాధక ప్రాజెక్టుగా మారింది. ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు. పూర్తి స్థాయి నీటి నిల్వ 215.8 టీఎంసీలు. విద్యుదుత్పత్తికి కనీస నీటి మట్టం 834 అడుగులు కాగా సాగునీటి విడుదలకు కనీస మట్టం 854 అడుగులు ఉండాలి. జూన్ 1 నాటికి శ్రీశైలంలో 808.4 అడుగుల్లో 33.39 టీఎంసీలే నిల్వ ఉన్నాయి. కనీస నీటి మట్టానికి దిగువన నీటి నిల్వ ఉన్నప్పుడు విద్యుదుత్పత్తి చేయకూడదు. కానీ కృష్ణా బోర్డుకు ఎలాంటి ప్రతిపాదనలు పంపకుండానే తెలంగాణ సర్కార్ అదే రోజు ఎడమ గట్టు కేంద్రంలో విద్యుదుత్పత్తిని ప్రారంభించి దిగువకు నీటిని విడుదల చేసింది. నాగార్జునసాగర్‌లో 173.86 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. సాగర్ ఆయకట్టుకు నీటి అవసరాలు లేకపోయినా శ్రీశైలం ప్రాజెక్టులో అక్రమంగా నీటిని వాడుకుంటూ విద్యుదుత్పత్తి చేస్తూ దిగువకు వదిలేసింది.

**పెరగని నీటిమట్టం..**

జూన్ 30 వరకూ శ్రీశైలం ప్రాజెక్టులోకి 17.36 టీఎంసీల ప్రవాహం వస్తే విద్యుదుత్పత్తి కోసం 6.9 టీఎంసీలు (40 శాతం) నీటిని తెలంగాణ సర్కార్ అక్రమంగా వాడుకుంది. రోజూ రెండు టీఎంసీలను వాడుకుంటూ తెలంగాణ సర్కార్ అక్రమంగా విద్యుదుత్పత్తి చేస్తుండటం వల్ల శ్రీశైలం ప్రాజెక్టులో నీటి మట్టం పెరగడం లేదు. ఇది ఆంధ్రప్రదేశ్‌ను ప్రతికూల పరిస్థితుల్లోకి నెట్టేస్తోంది. శ్రీశైలంలో నీటి మట్టం 854 అడుగుల స్థాయికి చేరితేనే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా తాగు, సాగునీటి కోసం నీటిని తీసుకోవచ్చు. ఈ రెగ్యులేటర్ ద్వారానే తీవ్ర దుర్భిక్ష ప్రాంతాలైన రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు తాగు, సాగునీటి అవసరాలకు నీటిని సరఫరా చేస్తాం. చెన్నైకి తాగునీటిని సరఫరా చేస్తాం.

**బోర్డు ఆదేశించినా...**

తెలంగాణ సర్కార్ అక్రమంగా నీటిని వాడుకుంటూ విద్యుదుత్పత్తి చేస్తుండటంపై జూన్ 10న కృష్ణా బోర్డుకు ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. దీనిపై స్పందించిన కృష్ణా బోర్డు ఎడమ గట్టు కేంద్రంలో విద్యుదుత్పత్తిని నిలుపుదల చేయాలని జూన్ 17న తెలంగాణ సర్కార్‌ను ఆదేశిస్తూ లేఖ రాసింది. గ్రిడ్ అత్యవసర పరిస్థితి ఉంటే మినహా మిగిలిన సందర్భాల్లో కృష్ణా బోర్డు ఉత్తర్వులను తెలంగాణ సర్కార్ అమలు చేయాలి. కానీ.. తెలంగాణ సర్కార్ విద్యుదుత్పత్తిని నిలుపుదల చేయలేదు. ఇదే అంశాన్ని కృష్ణా బోర్డు దృష్టికి తీసుకెళ్లి జూన్ 23, 29న లేఖలు రాశాం.

**ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తూ..**

ఉమ్మడి ప్రాజెక్టు నాగార్జునసాగర్ పూర్తి నీటి మట్టం 590 అడుగులు. పూర్తి నీటి నిల్వ 312 టీఎంసీలు. కనీస నీటి మట్టం 510 అడుగులు. జూన్ 30 నాటికి 534.2 అడుగుల్లో సాగర్‌లో 176.46 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. తెలంగాణ సర్కార్ కృష్ణా బోర్డుకు ఎలాంటి ప్రతిపాదనలు పంపకుండా, ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తూ ఏకపక్షంగా విద్యుదుత్పత్తి చేస్తూ సాగర్ నుంచి 30,400 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తోంది. ఈ రోజు వరకూ దిగువన సాగునీటి అవసరాలు లేకున్నా సాగర్ నుంచి తెలంగాణ సర్కార్ అక్రమంగా నీటిని వాడుకుంటూ విద్యుదుత్పత్తి చేస్తూ నీటిని వదిలేస్తోంది.

**అనుమతి తీసుకోకుండా..**

కృష్ణా డెల్టా ఆయకట్టును స్థిరీకరించడానికే బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా 45.77 టీఎంసీల సామర్థ్యంతో పులిచింతల ప్రాజెక్టును నిర్మించాం. విజయవాడ ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ నీటిని విడుదల చేయాలని ఎలాంటి ప్రతిపాదనలు పంపకున్నా, కృష్ణా బోర్డు అనుమతి తీసుకోకుండానే జూన్ 29న ఉదయం 8 గంటలకు తెలంగాణ సర్కార్ ఏకపక్షంగా విద్యుదుత్పత్తి చేస్తూ 4 వేల క్యూసెక్కులను దిగువకు వదిలేసింది. ఈ అంశాన్ని కృష్ణా బోర్డు దృష్టికి తీసుకెళ్తూ పులిచింతలలో తక్షణమే విద్యుదుత్పత్తిని నిలిపివేసేలా తెలంగాణ సర్కార్‌ను ఆదేశించాలని జూన్ 30న కృష్ణా బోర్డుకు లేఖ రాశాం.

**బ్యారేజీ నుంచి వృథాగా బంగాళాఖాతంలోకి..**

ప్రకాశం బ్యారేజీలో ఇప్పటికే గరిష్ట స్థాయిలో 3.07 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. తెలంగాణ సర్కార్ అక్రమంగా నీటిని వాడుకుని విద్యుదుత్పత్తి చేస్తూ దిగువకు వదిలేస్తుండటం వల్ల బ్యారేజీ నుంచి వాటిని వృథాగా బంగాళాఖాతంలోకి వదిలేయాల్సి వస్తోంది.

**దిగువ రాష్ట్రం హక్కులను కాపాడండి..**

విద్యుదుత్పత్తిని నిలుపుదల చేయాలని కృష్ణా బోర్డు జారీ చేసిన ఆదేశాలను బుట్టదాఖలు చేస్తూ స్థాపిత సామర్థ్యం మేరకు వంద శాతం జలవిద్యుదుత్పత్తి చేసేలా తెలంగాణ సర్కార్ జూన్ 28న జీవో 34 జారీ చేసింది. అంటే దీని అర్థం తెలంగాణ సర్కార్ రోజూ శ్రీశైలం నుంచి నాలుగు, సాగర్ నుంచి మూడు, పులిచింతల నుంచి 1.8 టీఎంసీలను జల విద్యుత్తు కోసం విడుదల చేస్తున్నట్లే. విద్యుదుత్పత్తి కోసం నీటిని విడుదల చేయవద్దని కృష్ణా బోర్డు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చినా తెలంగాణ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. అందువల్ల దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ హక్కులను పరిరక్షించడానికి తక్షణమే మీరు జోక్యం చేసుకోవాలని కోరుతున్నా. అక్రమంగా నీటిని వాడుకుంటూ విద్యుదుత్పత్తి చేస్తున్న తెలంగాణ సర్కార్‌ను కట్టడి చేయండి.



## చెరువు సర్వే పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కొఠారి

దెందులూరు, జులై 02, ప్రజాపాలన ప్రతినిధి: నియోజకవర్గం శాసనసభ్యులు కొఠారి అబ్బయ్య చౌదరి గారు, రాయన్నపాలెం నుండి కొండలరావు పాలెం రోడ్డు మరియు చెరువుగట్టు నిర్మాణ పనుల సర్వేకు విచ్చేసిన ఇంజనీర్ ఇన్ చీఫ్ శ్రీ బి సుబ్బారెడ్డి గారు, ఇతర అధికారులకు చేపట్టాల్సిన పనులను ఆదేశించిన అనంతరం, వారితో కలిసి కొండల రావుపాలెం సచివాలయాన్ని సందర్శించి, నిర్మాణంలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు.లి వారి వెంట రైతులు అక్కా చెల్లెమ్మలు అధికారులు వైసిపి నాయకులు సర్పంచులు జడ్పీటీసీలు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో వైసిపి రాష్ట్ర నాయకులు మొండి తోక అరుణ్ కుమార్



నందిగామజులై2 ప్రజాపాలన: నందిగామ పట్టణంలోని 6 వ వార్డు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పఠాన్ బుడేమియా ఖాన్ కుమారుడి వివాహ వేడుకలో పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మొండితోక అరుణ్ కు మార్ పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నిబంధనల పేరిట జీవో నంబర్174 సాకుతో పింఛన్లు రేషన్ కార్డ్స్ తొలగింపు సరైన చర్య కాదు:తెలుగుదేశంపార్టీ ఖండన



సత్తెనపల్లి, జులై 02, ప్రజాపాలన ప్రతినిధి: సామాజిక పెన్షన్లు, రేషన్ కార్డ్ లు లేని పోని ఆంక్షలు పెట్టీ తొలగించటానికి ప్రభుత్వము సిద్దం అయ్యింది అని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు విలేఖరుల సమావేశంలో విమర్శించారు.బియ్యం ఉచితంగా ఇవ్వలేక, పెన్షన్లు ఇవ్వలేక రేషన్ కార్డు లు రద్దు చేస్తూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేతకాని పాలన చేస్తుంది అని వారు అన్నారు.రేషన్ కార్డ్ భర్త పేరు ఉంది అంటూ,వితంతు, ఒంటరి మహిళ పెన్షన్ దారులకు చెక్ పెట్టడానికి ప్రభుత్వము చూస్తుంది అని వారు అన్నారు.ఇలాంటి పరిస్థితుల వల్ల బాధితులు సచివాలయం చుట్టూ తిరగలేక పోతున్నారు. అలాగే ప్రభుత్వానికి బాధితులు వ్యతిరేకంగా మాట్లాడితే వైయస్సార్ సిపి నాయకుల బెదిరింపుల తో భయపెడుతున్నారు అని సమావేశం లో తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. చంద్రన్న భీమా నిర్వీర్యం చేసి మరో భీమా పథకం తెచ్చి ప్రజలని బురిడీ కొట్టిస్తున్నారు అని వారు ఎద్దేవా చేశారు. గతం లో పెండింగ్ ఉన్న భీమా డబ్బులూ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైన వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం పద్దతి మార్చుకొని గతం లో కొనసాగుతున్న లబ్ధిదారుల అందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో దీనికి వడ్డీ తో సహా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని లిసత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కోడెల శివప్రసాద్ గారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అన్నారు. ఈ సమావేశం లో నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరిముల్లా, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, మున్సిపల్ వైస్ మాజీ చైర్మెన్ ఆతుకూరి నాగేశ్వరావు, ఏరియా హాస్పిటల్ మాజీ చైర్మన్ కంబాల వెంకటేశ్వర రావు, ఏరియా హాస్పిటల్ మాజీ డైరెక్టర్ రాంబో బుడే, దర్శి సురేష్,పోతుగాంటి నరసింహారావు, కల్లూరి చంద్ర శేకర్, గుర్రం వెంకటేశ్వరరావు, తుమ్మల కొండలు, నిజాం తదితరులు పాల్గొన్నారు.

## మనీ మ్యాజిక్ తో నిర్మలమ్మ..!

(మొదటిపేజీ తరువాయి)

సాయంగా ఘనతను చాటుకుంటున్నారు. ప్రభుత్వ ఖజానాపై పెద్దగా భారం పడకుండా ప్రచారం పొందడమెలా? అన్న అంశంపైనే కసరత్తు సాగిస్తున్నారు.తీవ్రమైన అంటు రోగాల విషయంలో ప్రభుత్వ బాధ్యత అత్యంత కీలకమైనది. కరోనా ప్రపంచానికి చాటి చెప్పిన గుణపాఠం ఇదే. ప్రయివేటు ఆసుపత్రులు తొలి దశలో చాలా వరకూ సేవలు అందించడానికే భయపడ్డాయి. కానీ ప్రభుత్వ ఆసుపత్రులే భరించాల్సి వచ్చింది. ప్రభుత్వ రంగంలో మౌలిక వసతులను మెరుగుపరచుకోవడం ద్వారానే ప్రజలపై భారం తగ్గుతుంది. తాజా ప్యాకేజీలో ధర్మాసుపత్రుల్లో పెట్టుబడులకు నిధులు కేటాయించలేదు. కానీ ప్రయివేటుగా కార్పొరేట్ ఆసుపత్రులు తెరుస్తామంటే వంద కోట్ల రూపాయల వరకూ రుణం ఇస్తామంటూ చెబుతున్నారు. ఇందుకోసం 50 వేల కోట్ల రూపాయల వరకూ బ్యాంకు రుణాలకు ప్రభుత్వం హామీ ఇస్తానంటోంది. దాదాపు పదిశాతం వడ్డీ సైతం బ్యాంకులకు చెల్లించాల్సి ఉంటుంది. ఇంత పెద్ద మొత్తంలో నిధులు తీసుకుని, వడ్డీలు చెల్లించే ఆసుపత్రులు చౌకగా రోగులకు సేవలందిస్తాయనుకోవడం అత్యాశే. దీనివల్ల ప్రభుత్వమే వైద్య సేవలను ఖరీదైన వ్యవహారంగా మార్చేసినట్లవుతుంది. మొత్తమ్మీద ఆత్మనిర్భరతతో నిర్మలా సీతారామన్ నిబ్బరంగా కనిపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వమూ నిబ్బరం నటిస్తోంది. కానీ ప్యాకేజీ ప్రజల్లోనే నిబ్బరం కల్పించలేకపోతోంది.

## కేఆర్ఎంబీ చెప్పినా తెలంగాణ వినడం లేదు: సజ్జల

(మొదటిపేజీ తరువాయి)

పూర్వకంగా పరిష్కరించుకోవాలని సీఎం జగన్ ప్రయత్నిస్తున్నారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సీఎం జగన్ సహకరించారని ఆయన గుర్తు చేశారు. గతంలో ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశంలో రాయలసీమ ప్రయోజనాలు అవసరమని కేసీఆరే అన్నారని పేర్కొన్నారు. ఇప్పుడు ఎందుకు పరిస్థితులు మారాయో అర్థంకావడం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని, దీనివల్ల ఏపీకి తీవ్ర అన్యాయం జరుగుతుందని సజ్జల ఆవేదన వ్యక్తం చేశారు.

## గుంటూరు యువతి అరుదైన ఘనత

(మొదటిపేజీ తరువాయి)

అంతరిక్షంలోకి వెళ్లేందుకు ఇప్పటికే దాదాపు 600మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారట. మరోవైపు అమెజాన్ చీఫ్ జెఫ్ బెజోస్ ఈ నెల(జూలై) 20న అంతరిక్ష పర్యటనకు పోటీగా ఆయన కంటే ముందుగానే వర్జిన్ గెలాక్టిక్ రంగంలోకి దిగుతుండటం గమనార్హం.

## రాష్ట్రంలోనే ప్రప్రథమంగా రొంపిచెర్ల మండలంలో రైతు సమస్యల పరిష్కారానికి "రైతు సదస్సు"

నరసరావుపేట ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట, జులై 02, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రంలో నే ప్రప్రథమంగా రొంపిచర్ల మండలం లో రైతు సమస్యలపై పరిష్కారానికి రైతు సదస్సు నిర్వహించామని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత నెల 30న రొంపిచెర్ల లో కలెక్టర్, ఎంపీ,ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించామని అన్నారు.రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం వలన రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చ నిర్వహించామని అన్నారు.రైతు సమస్యలు , రిజిస్ట్రేషన్ లేని, వంశపారంపర్యంగా వస్తున్న భూములకు చట్టబద్ధత కల్పించాలని ఈ సభ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.మండలంలో గత ఏడాది మొత్తం సాగు చేసిన భూమి 42,619 ఎకరాలు అయితే ఈ-క్రాప్ లో నమోదైంది ఖరీఫ్ ,రబీ రెండు కలిపి 33,240 ఎకరాలు మాత్రమే.దాదాపు 10 వేల ఎకరాలు ఆన్లైన్ లో లేనందున వాటికి ఈ-క్రాప్ విధానం వర్తించుటలేదని అన్నారు.ఈ-క్రాప్ వర్తించనందువల్ల రైతులు తమ పంటలను ప్రభుత్వ ధరకు అమ్ముకోలేక ,ఎకరానికి 10 వేల వరకు నష్టపోతున్నారని,ఈ సమస్యకు పరిష్కారంగా జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ సూచన మేరకు ప్రతి గ్రామ సచివాలయంలో ఈ నెల 10 వ తేదీ వరకు ఆయా రైతులు తమ అభ్యర్ధనలు నమోదు చేసుకోవలని అన్నారు.10 వ తారీఖు తరువాత ప్రతి గ్రామ సచివాలయంలో ఆయా అభ్యర్ధనలు గ్రామస్తులంతా చూసే విదంగా నోటీస్ బోర్డులో ఉంచుతారు.అభ్యంతరం ఉన్న యెడల సచివాలయంలో ఫిర్యాదు చేయాలని అన్నారు. గ్రామ సభలో అభ్యంతరాలు లేని భూములను 10 వ తారీఖు తరువాత 1-బి, అడంగల్ లోనికి నమోదు చేస్తారని,.అభ్యంతరాలు ఉన్న భూములను పరిస్కారం కొరకు సిఫార్సు చేస్తారని తెలిపారు.ఆన్లైన్ చేయుటకు ప్రతి గ్రామంలో అధికారులను ఏర్పాటు చేసాం. కంప్యూటర్లు, టెక్నీషియన్లను ఏర్పాటు చేసాంమని రైతులకు ఇబ్బంది లేకుండా వారి భూములను ఆన్లైన్లో జరిపిస్తామని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## కొండమోడు గ్రామం పరిధిలోనే వీరమ్మ కాలనీ



రాజు పాలెం, జులై 02, ప్రజాపాలన ప్రతినిధి: టి ఎన్ నగర్ పార్వతిపురం ఎస్సీ కాలనీ ఎస్ టి కాలనీ కరోనా కేసులు ఎక్కువగా నమోదు కావడంతో కలెక్టర్ గారి ఆదేశాల మేరకు పైన పేర్కొన్న ప్రదేశాల్లో ఉదయం 6:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే దుకాణాలు టికెట్లు హొటల్స్ రెస్టారెంట్లు మూసివేయాలని సామాజిక దూర పాటిస్తూ శానిటేషన్ వాడుతూ మా స్కూలు ధరించాలని అవసరమైనప్పుడు మాత్రమే బయటికి రావాలని పంచాయతి సెక్రటరీ రవికుమార్ విలేకరులకు తెలిపారు

# ప్రాథమిక పాఠశాలల విభజనను విరమించుకోవాలి:యుటిఎఫ్





గోనెగండ్ల జులై 02, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సర్కులర్ 172 ప్రకారం మన గ్రామాల్లో 1 నుండి 5 తరగతుల వరకు కొనసాగుతున్న బడులు కనుమరుగయ్యే అవకాశం ఉందని యుటిఎఫ్ రాష్ట్ర సహ అధ్యక్షులు కె.సురేష్ కుమార్ అన్నారు....గురువారం స్థానిక మండల కేంద్రంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు: యస్.నరసింహులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప మాట్లాడుతూ మన ఊరి బడిని మనం కాపాడుకుని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత పిలుపునిచ్చారు..

రెండేళ్ల నుంచి మన ఊర్లలోని మనబడిలో చాలా మార్పులు వచ్చాయి.నాడు-నేడు పనులతో బడులు చూడముచ్చటగా మారాయని,విద్యా కానుకగా బడి సంచిలో పిల్లలకు కావల్సినవన్నీ ఇచ్చారు,బడికి పిల్లలు పంపుతున్నందుకు తల్లికి 15000 అమ్మ ఒడి కింద ఇచ్చారు.దీంతో బడుల్లో పిల్లల సంఖ్య చాలా గణనీయంగా పెరిగింది.. ఇప్పుడు ప్రభుత్వం ఎల్‌కెజి, యుకెజి చదువులు కూడా మనబడిలోకి తెస్తామంటుంది. దీంతో మనబడి మరింతగా బలపడుతుంది.కానీ మన బడి నుంచి 3,4,5 తరగతుల పిల్లల్ని దూరంగా ఉండే హైస్కూల్‌కు వంపుతామంటున్నారని అన్నారు.ఇప్పటిదాకా ఐదు తరగతులున్న మన ఉరి బడిలో 1,2 తరగతులు మాత్రమే ఉంచుతారు,మిగిలిన 3,4,5 తరగతులకు చెందిన పిల్లలు మనకు మూడు,ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండే బడికి వెళ్లి చూడవుకోవాలి. 8 సంవత్సరాల పిల్లలు వేరే బడికి,వేరే ఊరికి వెళ్లి చదువుకునే అవకాశం ఉందా అంటే లేదనే చెప్పాలి... కాబట్టి మన ఊరి బడి మన ఊరిలో లేకుండా పోతుందన్నారు.కావున మనమందరం కలిసి మన ఊరి బడి మన ఊరిలోని వుండేలాగునా...మన ఊరి బడిలోనే మన పిల్లలు చదువుకునేలా కాపాడుకొందాం...ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(%యూటీఎఫ్%)ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలను నాశనం చేయడానికి పుట్టుకొచ్చిన 172 జీవో నంబరును రద్దు చేయాలని కోరుతూ అధికారులకు వినతిపత్రాలు మరియు అనేక చైతన్య కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలియజేస్తూ ఇంతటితో ఆగకుండా 172 జీవో రద్దు అయ్యే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు...ఈ సమావేశంలో యుటిఎఫ్ నాయకులు బి. రాఘవేంద్ర,అక్బర్, చంద్రపాల్, పద్మ,నాయక్,నాగేశ్వరరావు, ప్రసాద్, రాజు,పావయ్య, అశోక్,దేవపాల్,రామచంద్ర,విజయ్ మొదలగువారు పాల్గొన్నారు..

## పట్టణంలో పందుల నిర్మూలన చేపట్టిన మున్సిపల్ కమిషనర్



నందిగామ జులై 2ప్రజాపాలన: పట్టణ పరిశుభ్రమైన ప్రభుత్వ లక్ష్యమని ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పని చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ మండలం వరలక్ష్మి,మున్సిపల్ కమిషనర్ జయరాం అన్నారు శుక్రవారం పట్టణ పరిధిలోని బీసీ కాలనీ,డివిఆర్ కాలనీ తో పాటు పలుచోట్ల పట్టణ పరిధిలోని ప్రజల కోరిక మేరకు వారి ఆరోగ్యమే ధ్యేయంగా నందిగామ మున్సిపల్ చైర్మన్ మండవ వరలక్ష్మి పిచ్చయ్య,మున్సి పల్ కమిషనర్ జయరామ్ ఆదేశాల మేరకు నందిగామ బిసి కాలని మరియు డివిఆర్ కాలనీల్లో ప్రజా ఆరోగ్య భంగం వాటిల్లే పందుల నిర్మూలనా కార్యక్రమం మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ చేపట్టారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్,మున్సిపల్ కమిషనర్ మాట్లా డుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని పరిసరా లను ఆశుభ్రపరిచే పందులను నిర్మూలనాకార్యక్రమం చేపట్టామని అన్నారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇ న్స్పెక్టర్ శివప్రసాద్ రెడ్డి మరియు వార్డు సెక్రటరీలు పాల్గొన్నారు.

## వార్తకు స్పందన



బెల్లంకొండ: (ప్రజా పాలన) మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామం నుండి రాజుపాలెం మండలానికి వెళ్లే మంచినీటి పైపులైను గత కొన్ని రోజుల నుండి లీకులు ఏర్పడటంతో గురువారం నాడు ప్రజా పాలన శీర్షికలో "ఈ లీకేజీలు ఏంటి సారు"అనే వార్త ప్రచురించడంతో సంబంధిత సిబ్బంది శుక్రవారం నాడు కొన్ని లీకేజీలను మరమ్మతులు చేయడం జరిగింది ఇదే రూట్లో ఇంకా కొన్ని లీకేజీ లో ఉన్నాయని అవి కూడా మరమ్మతులు చేయడం జరుగుతుందని సిబ్బంది తెలిపారు

# హెూండా కంపెనీకి వినియోగదారుల ఫోరమ్ నోటీసులు జారీ




మచిలీపట్టణం బ్యూరో 03(ప్రజాపాలన): కృష్ణాజిల్లా మచిలీపట్టణం వినియోగదారుల ఫోరం విజయవాడ లోని హెూండా కారుల కంపెనీ అయిన ఎం.జి రోడ్డులో హెూండా సుందరం డీలర్ కి కృష్ణా జిల్లా వినియోగదారుల ఫోరమ్ చైర్మన్ మరియు కృష్ణ జిల్లా 9వ అదనపు జిల్లా జడ్జి కే. రామకృష్ణ రావు శుక్రవారం మచిలీపట్నం లో నోటీసులు జారీ చేశారు. వారంటీ గడువు పూర్తికాక ముందే తయారీ లోపం వలన పలు చోట్ల తుప్పు పట్టిన కారుకు బదులు కొత్త కారును ఇవ్వాలని, లేదా 20 లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాలని మచిలీపట్నంకి చెందిన న్యాయవాది లంకిశెట్టి బాలాజీ కృష్ణజిల్లా వినియోగదారుల ఫోరమ్ లో హెూండా కంపెనీ మరియు డీలర్ పై ఫిర్యాదు దాఖలు చేశారు. ఈకేసును విచారణకు స్వీకరించిన వినియోగదారుల ఫోరం ప్రతి వాదులైన సుందరం హెూండా కంపెనీ మరియు హెూండా కంపెనీ తయారీదారులు ఆగస్టు 2వ తారీఖున హాజరుకావాలని సమన్లు జారీ చేశారు. న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అక్టోబర్ 4వ తేది 2019వ సంవత్సరంలో విజయవాడ ఎం.జి రోడ్డులోని సుందరం హెూండాలో డబ్ల్యూ.ఆర్. వి కారును 10 లక్షల రూపాయలతో కొనుగోలు చేశారు. రవాణా శాఖకు 50 వేల రూపాయలు చెల్లించి కారు రిజిస్ట్రేషన్ నెంబర్ ఎపి 39 సిజి 0001 నెంబర్ పొందారు. కంపెనీ వారి వారెంటి ప్రకారం మూడు సంవత్సరాలు ఉండగా, తయారీలో లోపం వలన మొదటి సంవత్సరంలోనే కారు వెనక భాగంలో తుప్పు ప్రారంభమైంది. విజయవాడ షోరూంలో డిక్కీ మార్చడం జరిగినది. రెండో సంవత్సరంలో కార్ లో ఇతర ప్రాంతాలు మొత్తం తుప్పు ప్రారంభమైంది .ఫోటోలు ఆధారంగా మరియు కంపెనీ సర్వీసు లో ఇచ్చిన ఆధారంగా న్యాయవాది బాలాజీ తయారీదారుని లోపం వివరించారు. కారు వారంటీ గడువు లోపే ఇలా కావడం వలన వినియోగదారుడికి ఏర్పడిన ఇబ్బందులను కోర్టుకు వివరించడం జరిగినది. తయారీదారులకు మరియు వాహనాన్ని అమ్మిన సుందరం హెూండా షోరూమ్ కు పిర్యాదుదారుడు నోటీసులు పంపిన స్పందన లేదు. ఫిర్యాదుదారుడు కృష్ణాజిల్లా వినియోగదారుల ఫోరం ద్వారా కేసు దాఖలు చేశారు . తయారీలో లోపభూయిష్టమైన హెూండా డబ్ల్యూ.ఆర్. వి కారు ని విజయవాడ హెూండా షోరూం లో ఫిర్యాదీ అందజేశారు. ప్రాథమిక సాక్ష్యాధారాలు పరిశీలించి వినియో గదారుల ఫోరమ్ కేసు నంబర్ 26/ 2021 గా ఫిర్యాదు స్వీకరించి, ఆగస్టు 2 హాజరై సమాధానం చెప్పా లని ప్రతివాదులకు వినియోగ దారుల ఫోరం నోటీసులు జారీ చేశారు.

## మా ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయం:ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కు కోవీ సేఫ్ న్యూట్రిషన్ టాబ్లెట్లు పంపిణీ**



నరసరావుపేట, జులై 02, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట జర్నలిస్టులకు మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోవిసేఫ్ న్యూట్రిషన్ ట్యాబ్లెట్లను స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో మా ఫౌండేషన్ అధినేత భరత్ రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో జర్నలిస్టులకు ట్యాబ్లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కరోనా వచ్చిన వారికి ఊపిరితిత్తులలో సమస్యలు ఉన్నవారికి ఈ కోవిసేఫ్ న్యూట్రిషన్ టాబ్లెట్స్ ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న భరత్ రెడ్డి కి అభినందించారు . ఈ సందర్భంగా భరత్ రెడ్డి మాట్లాడుతూ "కోవీ సేఫ్" అనే లంగ్ న్యూట్రిషన్ టాబ్లెట్లను ఉచితంగా పంచడం జరిగింది అని తెలిపారు .



కరోనా సమయంలో మరియు అన్ని రకాల ఊపిరితిత్తులకు సంబంధించిన రోగాలతో పోరాడేందుకు ఈ న్యూట్రిషన్ టాబ్లెట్లు సహకరిస్తాయని తెలిపారు. ఈ సమయంలో ఫ్రంట్ లైన్ వారియర్స్ గా పని చేస్తున్న జర్నలిస్టుల కు కృతజ్ఞతలు తెలిపారు .పేదల లో ఎవరికైనా కావాలంటే 9347879116,7997825379 నెంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు. ఇప్పటివరకు కు జిల్లా పరిధిలోని అందరూ రోగులకు మరియూ అన్ని కోవిడ్ సెంటర్లో ఉచితంగా ఈ న్యూట్రిషనల్ టాబ్లెట్ లను అందజేసినట్లు భరత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈరోజు జర్నలిస్టులకు న్యూట్రిషన్ టాబ్లెట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి, మా ఫౌండేషన్ చైర్మన్ భరత్ రెడ్డి కి జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తక్కువ పెట్టుబడితో సేంద్రియ, జీవన వ్యవసాయం



గోనెగండ్ల ప్రజాపాలన న్యూస్:-షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ వారు గత 12 స%శీ% " రాలుగా నాణ్యమైన ఉత్పత్తులను రైతులకు అందిస్తూ రైతులకు మంచి పంట దిగుబడులను సాదించటానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలియచేయుటకు ఎంతో సంతోషిస్తున్నాము. షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ వారూ కర్నూలుజిల్లా, గోనెగండ్ల మండలం,గోనెగండ్లగ్రామం లో రైతులుకు పంటల పై వచ్చు కీటకాలు, పంటల సస్య రక్షణ మరియు పంటల పెరుగుదల కు అవసరమైన పోషకాలు గురుంచి అవగాహనా కార్యక్రమం నిర్వహించటం జరిగింది. షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ వారు నూతనంగా తాయారు చేయబడిన దక్ష, మరియు తేజల్, విశ్వజిత్, అవెంజర్ మరియు రైతులు గత 12 స%శీ%"రాలు గా వాడుతున్న టెర్మినేటర్-11, తేజస్వి, భద్ర , బహుళ మరియు సేంద్రియ ఎరువులు అయినా విరాట్ ఆర్గానిక్ , విరాట్ ప్రోమ్, విరాట్ సి ఎం స్, మరియు జీవన ఎరువులైన జీవనమిత్ర, కిర్తి, అలాగే జీవ సస్య రక్షకలు అయినా జీత్ ,ఏకలవ్య మరియు విత్తన శుద్ధికై జాగో, సూక్ష్మ పోషకాలైన శక్తీ బోరాన్ , తార జింక్ లును రైతులు వాడి మంచి దిగుబడులను సాధించారని తెలియ జేశారు.అలాగే ఈ కార్యక్రమం లో పాలుగొన్న రైతులు తమ పంటల పై వాడినా షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ వారి ఉత్పత్తులు గురుంచి వాటి పనితనం గురుంచి తెలియచేయటం జరిగింది అలాగే కంపెనీ వైస్ ప్రెసిడెంట్ దాసరి బాబురావు గారు జనరల్ మేనేజర్ %ు% రాజేష్ బాబుగారు రిజినాల్ మేనేజర్ శేఖర్ బాబు గారు మాట్లాడుతూ తమ షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ వారు రైతులుకు నాణ్యమైన ఉత్పత్తులును అందిస్తూ నూతన శక్తీ తో తమ రైతులను అధిక దిగుబడులను,మరియు తక్కువ పెట్టుబడితో సేంద్రియ , జీవన వ్యవసాయం అందిస్తుందకు చాల గర్వం ఉందని తెలియ చేసారు. అలాగే ఈ కార్యక్రమం లో సేల్స్ఆఫీసర్ ,మరియు మార్కెట్ డవలప్మెంట్ టీం ఆఫీసర్ , గ్రామా రైతులు మరియు పెద్దలు పాలుగోన్నారు



# ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 03, జులై 2021


## మోదీకి ప్రత్యామ్నాయం ఎండమావేనా?

భారత ఉపఖండంలో ప్రప్రథమ సామ్రాజ్య నిర్మాణ వ్యూహకర్త చాణక్యుడు. క్రీస్తుపూర్వం నాల్గవ శతాబ్దికి చెందిన ఈ రాజనీతిజ్ఞుడు భౌతికంగా మర్త్యుడు అయినప్పటికీ స్ఫూర్తి రూపేణా సజీవుడు. ఇరవై ఒకటో శతాబ్ది రాజకీయాలను నిర్ణయాత్మకంగా ముందుకు నడిపించే నవీన చాణక్యుడి కోసం నిరంతర అన్వేషణ సాగుతోంది. కొంతమందికి ఆ అన్వేషణ అమిత్ షా రూపంలో ఫలించింది. భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడిగా వరుసగా పలు ఎన్నికలలో ఘన విజయాలు సాధించిన ఆ ఘటనాఘటన సమర్థుడే నేటి అపర చాణక్యుడని వారు భావిస్తున్నారు. అయితే 'మార్గాలు ఏవైనా అధికార సాధనే ముఖ్యం' అన్న చాణక్యనీతికే ఆ పురాతన భారతీయ ధీమంతుని 'అర్థశాస్త్రం' పరిమితంకాదు కదా. కొత్త రాజకీయ చాణక్యుడు ప్రశాంత్ కిషోర్. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఎన్నికల వ్యూహకర్త. ఇటీవల బెంగాల్ ఎన్నికలలో ఆ పార్టీకి చరిత్రాత్మక విజయం సమకూర్చిన సమర్థుడు. మరి ఈ వ్యక్తి మరాఠా యోధుడు శరద్ పవార్‌తో మూడుసార్లు సమావేశమయ్యాడంటే మాటలా? ఏవో, ఏవేవో వదంతులు వినిపిస్తున్నాయి. నిప్పు లేకుండా పొగ రాజుకుంటుందా? 2024 సార్వత్రక ఎన్నికలలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీని దీటుగా సవాల్ చేయగల రాజకీయ ప్రత్యామ్నాయాన్ని నిర్మించేందుకు పవార్, ప్రశాంత్ ప్రయత్నిస్తున్నారా? ఏమిటి వారి పన్నుగడ? శరద్ పవార్, ప్రశాంత్ కిషోర్ ఒక అసాధారణ జంట. కాకలుతీరిన మరాఠా యోధుడు పవార్‌కు ప్రజలతో పటిష్ఠ సంబంధాలు ఉన్నాయి. రైతుల నుంచి పారిశ్రామికవేత్తల దాకా ఆయన ఏ సామాజికవర్గం వారితోనైనా మమేకమవగలడు. వారి మద్దతు పొందగల చతురుడు. పవార్‌కు భిన్నమైన వ్యక్తి ప్రశాంత్. నవీన సమాచార సాంకేతికతల నిపుణుడు. తెరవెనుక ఉండి పనిచేసే వ్యక్తి. అష్టపదుల రాజకీయ యోధుడు పవార్, 44 ఏళ్ళ ప్రశాంత్‌ల మధ్య భావసారూప్యత ఏమిటి? అధికార లాలస వారిని కలిపిన ఒక ముఖ్య అంశం. పవార్ దశాబ్దాలుగా అధికార భోగాల అనుభవేకవేద్యుడు. ప్రశాంత్ గత కొద్ది సంవత్సరాలుగా మాత్రమే అధికార పరిమళాలను ఆఘ్రాణిస్తున్న వ్యక్తి. ఈ ఇరువురి మధ్య బలపడుతున్న బంధం వెనుక కనిపిస్తున్న దానికంటే మరేమైనా ఉందా? ఉంటే ఏమిటి దాని పరమ లక్ష్యం?పవార్–ప్రశాంత్ సమాలోచనలపై ఉహాగానాలు ఆసక్తికరంగా ఉన్నాయి. 2024 సార్వత్రక సమరంలో నరేంద్ర మోదీని సవాల్ చేసి తీరాలన్న కృతనిశ్చయంతో ఉన్న మోదీ వ్యతిరేకుల నిరాశా ధోరణులను ఆ ఊహా గానాలు ప్రతిబింబిస్తున్నాయి. భారత జాతీయ కాంగ్రెస్ ఇప్పటికీ రాజకీయ ఐసియులోనే ఉంది. అంతర్గత కుమ్ములాటలు అంతకంతకూ ఆత్మహత్యా సదృశంగా ముమ్మరమవుతున్నాయి. ఈ పరిస్థితులలో దేశ రాజకీయరంగంలో 'మూడోఫ్రంట్' అనేది ప్రధానమంత్రి వ్యతిరేకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఏమిటీ 'తృతీయ ఫ్రంట్'? తరచు ఇది ప్రస్తావనకు వస్తూనే ఉంది. భావన నుంచి కార్యాచరణకు దిగేలోగానే అంతరించిపోతున్న ఆలోచన అది. అయితే ఆ ఆలోచనను పదే పదే పునరుద్ధరిస్తూనే ఉన్నారు. ఇదొక విలక్షణ రాజకీయ వైచిత్రి. 1990 దశకం మధ్యనాళ్ళలో బీజేపీయేతర, కాంగ్రేసేతర యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని సృష్టించడంలో ప్రతిపక్షాలు సఫలమయ్యాయి. ఈ సఫల ప్రత్యామ్నాయ రాజకీయ నమూనా నిర్మాణంలో ప్రసిద్ధుడయిన విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ఒకసారి ఇలా వ్యాఖ్యానించారు: 'మూడో ఫ్రంట్ అవాంఛనీయంగా కనిపించవచ్చుగానీ అది అనివార్యమైనది'. వీపీ సింగ్ వ్యాఖ్య 1990 దశకం అల్లకల్లోల రాజకీయాలను చక్కగా ప్రతిబింబించింది. ఆ దశాబ్దంలో మనదేశం ఆరుగురు ప్రధానమంత్రులను చూసింది. ఎనిమిది ప్రభుత్వాలు న్యూఢిల్లీ గద్దెనెక్కాయి. జాతీయ రాజకీయపక్షంగా బీజేపీ నెమ్మదిగా ప్రాధాన్యం పుంజుకుంటున్న కాలమది. కాంగ్రెస్ మహోజ్వల వైభవాలు క్రమంగా వెలిసిపోతున్న రోజులవి. రాజకీయాలలో ఒక శూన్యం నెలకొంది. దానిని పూరించేందుకు రాజకీయ సంకీర్ణాలు ప్రభవించాయి. బీజేపీ వ్యతిరేకత లేదా కాంగ్రెస్ వ్యతిరేకత నుంచో, లేదా అంటే వచ్చి అవకాశవాదం నుంచో అవి రూపుదిద్దుకున్నాయి. అప్పటికీ ఇప్పటికీ యమునానదిలో చాలా నీరు ప్రవహించింది. నేటి భారతదేశం చాలా భిన్నమైనది. ప్రభుత్వాల అస్థిరతను సహించని, భరించని వైఖరి ఒకటి ప్రజల మనస్సులో సుప్రతిష్ఠితమయింది. నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ వరుసగా రెండు సార్వత్రక ఎన్నికలలో ఘన విజయాలు సాధించింది. కాంగ్రెస్ మరింతగా కృశించిపోయింది. ఇప్పుడు భారత్‌లో ఏకధ్రువ రాజకీయ జగత్తు వర్థిల్లుతోంది. ఆ ఏకైక ధ్రువశక్తికి కార్యకర్తల బలం ఉంది. వనరులు అపారంగా ఉన్నాయి. ఎన్నికల వ్యవస్థపై గుత్తాధిపత్యాన్ని నెలకొల్పుకోగల సంస్థాగత సామర్థ్యముంది. సమీప భవిష్యత్తులో ప్రభవించే రాజకీయ సంకీర్ణాలు ఏవైనా సరే అవి మోదీ నేతృత్వంలోని బీజేపీకి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా మాత్రమే ఉండి తీరుతాయి. మరి ఈ పరిస్థితులలో మూడోఫ్రంట్ అనేది లక్ష్యసాధనలో సఫలమవుతుందా? కాషాయశక్తుల ప్రాబల్యం అమితంగా ఉన్న నేటి రాజకీయ వాతావరణంలో మూడో ఫ్రంట్, లక్ష్యసాధన విషయం అలా వుంచి అసలు ఉనికిలోకి వచ్చి కలనికట్టుగా మనగలగడమే కష్టసాధ్యమేమో?! ఇటీవలి శాసనసభా ఎన్నికల ఫలితాలు బీజేపీని ప్రాంతీయ రాజకీయశక్తులు సమర్థంగా ఎదుర్కోగలవని నిరూపించాయి. సాంస్కృతికంగా, భాషాపరంగా తమ తమ రాష్ట్రాల సమున్నత, విశిష్ట అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు కృతనిశ్చయంతో ఉన్న ప్రాంతీయ రాజకీయ శక్తులు బీజేపీ హిందుత్వ జాతీయవాదాన్ని అంగీకరించడానికి, అనుసరించడానికి సిద్ధంగా లేవు. మోదీరాజ్‌కు ప్రత్యామ్నాయాన్ని నిర్మించాలని ఆరాటపడుతున్న వారు ఆ ప్రాంతీయ రాజకీయ శక్తులను ఒక ఉమ్మడివేదికపై ఏకీకృతం చేయాలని ఆరాటపడుతున్నారు. అయితే ఆ ప్రత్యామ్నాయం తప్పనిసరిగా అఖిలభారత ఫ్రంట్‌గా ఉండనవసరం లేదని, బీజేపీకి ఒక 'స్థానిక' ప్రత్యామ్నాయంగా ఉండవచ్చని వారు భావిస్తున్నారు.సంకల్పం సముచితమైనదే. అయితే సత్సంకల్పాలన్నీ ఆచరణలోకి రావడం సుసాధ్యమవుతుందా? ప్రాంతీయ పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా తమ స్థానిక ప్రత్యర్థులతో కలిసివస్తాయా? ఒక జగన్ రెడ్డి, ఒక చంద్రబాబు ఉప్పు–నిప్పు చందం. తృణమూల్ కాంగ్రెస్ వామపక్షాలతో సఖ్యంగా వ్యవహరించడం అసాధ్యం. అఖిలేశ్ యాదవ్, మాయావతిల మధ్య ఏకీభావం కుందేటి కొమ్మే. ప్రత్యర్థులకు ఎలాంటి ప్రాధాన్యాన్ని ప్రాంతీయపార్టీలు సహించవు. నవీన్ పట్నాయక్, కేసీఆర్‌లు బీజేపీతో సైద్ధాంతిక సమరానికి సిద్ధంగా లేరు. ఆ జాతీయ పాలకపక్షంతో అవసరమైన మేరకు సంబంధాలు నెరపడానికి మాత్రమే వారు సమ్మతిస్తారు. ప్రతిపాదిత బీజేపీ వ్యతిరేక విశాల సంకీర్ణంలో కాంగ్రెస్‌కు ఒక కీలకపాత్ర ఉండి తీరాలి. కాంగ్రెస్ లేని ప్రత్యామ్నాయమేదీ జాతీయ స్థాయిలో విజయవంతమవ్వదు. కాంగ్రెస్ సారథ్యమనేది చాలా ముఖ్యం, అనివార్యం కూడా. 2019 సార్వత్రక ఎన్నికలలో, అంత అవమానకరమైన ఓటమిలోనూ కాంగ్రెస్‌కు 19.5 శాతం ఓట్లు వచ్చాయనేది ఎవరూ విస్మరించకూడని వాస్తవం. ఆ తరువాత నాలుగు శాతం ఓట్ల వాటాతో డిఎంకె ద్వితీయస్థానంలో ఉంది. వాస్తవిక వాది, కార్యాచరణవాది కనుకనే కాంగ్రెస్ ప్రమేయం లేకుండా కొత్త ప్రతిపక్ష 'ఫ్రంట్' అనేది ఉండబోదని శరద్ పవార్ స్పష్టం చేశారు. మరింత స్పష్టంగా చెప్పాలంటే మహారాష్ట్రలో విజయవంతమైన వికాస్ అఘాడి ప్రయోగాన్ని జాతీయస్థాయిలో పునరావృతం చేయాలనేది ఆయన అభీష్టం. ఇది అసాధ్యం కానప్పటికీ క్షేత్ర వాస్తవాల దృష్ట్యా కష్టసాధ్యమైన విషయమేనని చెప్పక తప్పదు. మహారాష్ట్రలో శివసేనతో కలిసి ప్రభుత్వ భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ ఢిల్లీ, గోవా, పంజాబ్‌లలో ఆమ్ ఆద్మీ పార్టీతో సర్దుబాటు చేసుకోవడానికి సుముఖత చూపుతుందా? తన ఓటుబ్యాంకును కొల్లగొడుతున్న పార్టీగా ఆప్‌ను కాంగ్రెస్ భావిస్తోంది. ఆప్, బీజేపీలలో ఏ పార్టీని తన మొదటి శత్రువుగా కాంగ్రెస్ పరిగణిస్తుంది?ఇంతకూ 'జాతీయ' ఎన్నికలలో ప్రతిపక్ష ఫ్రంట్‌కు నాయకత్వం వహించేది ఎవరు? ఇదొక సంక్లిష్ట సమస్య. దీనిపై తర్క వితర్కాలు చాలా లోతుగా జరుగుతున్నాయి. ఈ సమస్యను సముచితరీతిలో పరిష్కరించుకోవడం చాలా చాలా ముఖ్యం. మీడియా ప్రభావం అమితంగా ఉన్న మన సమాజంలో పార్లమెంటరీ ఎన్నికలు అధ్యక్షతరహా ఎన్నికల స్వభావాన్ని సంతరించుకున్నాయి. 2019 సార్వత్రక ఎన్నికలలో ఒక సమైక్య ప్రతిపక్షాన్ని నిర్మించేందుకు చివరిక్షణంలో ప్రయత్నాలు జరిగాయి. అయితే ప్రధానమంత్రి పదవి అభ్యర్థిగా ఎవరు ఉండాలనే విషయమై ఆ ప్రయత్నాలు కార్యరూపం దాల్చలేదు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని కాంగ్రెస్ పట్టుబట్టింది. నరేంద్ర మోదీని ఓడించడమే లక్ష్యమా లేక రాహుల్ గాంధీని తమ నాయకుడిగా ఆమోదించాలా? ఈ విషయమై ప్రతిపక్షాలు నిర్ణయం తీసుకోవలసివచ్చింది. అవి సందిగ్ధంలో పడ్డాయి. అటువంటి సందిగ్ధావస్థే ఒక విధంగా ఇప్పుడూ ఉంది. నరేంద్ర మోదీకి ప్రత్యామ్నాయంగా ఒక దీటైన నాయకుడిని చూపుతూ అధ్యక్ష తరహా రీతి ఎన్నికలలో ప్రధానమంత్రిని సవాల్ చేయాలా? లేక దేశవ్యాప్తంగా 543 నియోజకవర్గాలలోనూ రాష్ట్రాలవారీగా సంకీర్ణాలను నిర్మించాలా? ఈ కీలక సమస్యను పరిష్కరించుకోనంతవరకు ప్రతిపక్షాల ఏకీకరణ ఎండమావిగా ఉండిపోతుంది.

# సన్న, చిన్నకారు రైతుకు మేలేది ?

భారతీయసమాజం అన్నిరంగాలలో దినదినాభివృద్ధి సాధిస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. ప్రత్యేకంగా వ్యవసాయ రంగంలో సైతం ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. శాస్త్ర,సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందడం వలన నేడు పెంపుడు జంతువులు లేకుండా, మానవ స్వశక్తినిర్మిత పనిముట్లను వాడకుండా,కేవలం యాంత్రికంణతో, యంత్రాల నుపయోగించి వ్యవసాయం చేయడం జరుగుతుంది.అలాగే పంటపొలాలకు వాడే విత్తనాలల్లో ఎన్నోమార్పులు చోటుచేసుకుంటున్నాయి. గతంలో విత్తనాలను వ్యవసాయదారుడు తాను పండించిన పంటలనుండే తయారుచేసుకునేవాడు.కానీ నేడు పరిణామక్రమంలో భాగంగా అలాంటి పరిస్థితిలేదు.మార్కెట్లల్లో ఎన్నో ప్రైవేటు కంపెనీలు తయారుచేసిన అధిక దిగుబడినిచ్చే,రోగనిరోధకశక్తిని కలిగివుండే సంకరజాతి విత్తనాలు అధికధరలకు లభ్యమవుతున్నాయి. అలాగే బిందుసేద్యమని,స్ప్రింక్లర్లతో నీరుతడిపంటలు,వివిధరకాల పండ్లతోటలు,కూరగాయలపంటలు అమలులోకివచ్చాయి.ఒక్కమాటలో చెప్పాలంటే నేటి వ్యవసాయం ఆహారపంటలకంటే,ఆహారేతర పంటలైన వాణిజ్యపంటలకే అధిక ప్రాధాన్యతనివ్వడం జరుగుతుంది. నేడు కొన్ని కార్పోరేట్ సంస్థలు వందలఎకరాలలో యాంత్రీకరణ సహాయంతో, అతితక్కువ మానవ వనరులను ఉపయోగించి, శాస్త్ర,సాంకేతికాభివృద్ధిని ఉపయోగించి కూరగాయలు,పండ్లతోటలు,నూనెగింజలను పండించి,తమస్వంతంగా మార్కెట్ చేసుకుంటున్న ఈతరుణంలో సామాన్యరైతు పరిస్థితి అగమ్యగోచరంగా తయారయ్యి వలసకూలీలుగా మారాల్సిన పరిస్థితి దాపురించి,వ్యాపారంగా మారిందనడంలో ఎలాంటి అవాస్తవంలేదు. ప్రపంచ వ్యాప్తంగా 50కోట్లమంది చిన్నరైతులు ఉంటే వారిలో దాదాపు 87శాతం ఆసియా పసిఫిక్ ప్రాంతంలోనే వుంటున్నారు. 2ఎకరాలకన్నా తక్కువపొలం ఉండేవారిని సన్నకారు కమతం,2నుండి 4ఎకరాల మధ్య పొలంవున్నవారిని చిన్నకమతం అంటారు. చైనాలో 19కోట్లు,ఇండోనేషియాలో 1.7కోట్లు,బంగ్లాదేశ్ లో 1.7కోట్లు,చిన్నకమతాల సంఖ్య 9కోట్లపైగానే వున్నాయి. 2010 – 11వ్యవసాయదారుల గణన ప్రకారం 2నుండి 4ఎకరాల చిన్నకారుకమతాల సంఖ్య 2.48కోట్లు (మొత్తం కమతాల్లో ఇది 17.93 శాతం ).ఒక ఎకరం నుంచి రెండుఎకరాల సన్నకారుకమతాల సంఖ్య 9.28కోట్లు (మొత్తం కమతాల్లో 67.10 శాతం).దేశంలో మొత్తం 13.83కోట్ల వ్యవసాయ కమతాలుండుఉగా వాటిలో 85.03శాతం సన్నకారు,చిన్నకారు కమతాళ్లే.భారతదేశంలో మొత్తం 15.96కోట్ల హెక్టార్ల సాగుభూమి వుండగా అందులో 7.11కోట్ల హెక్టార్లు (44.55) సన్నకారు,చిన్నకారు రైతుల ఆధీనంలో ఉంది.ఇందులో 1నుండి 2ఎకరాల మధ్య 3.52కోట్ల హెక్టార్ల భూమి ఉంటే 2నుండి 3,4ఎకరాల మధ్య 3.59కోట్ల హెక్టార్ల భూమికలదు.

దేశంలో 1960 – 61ప్రకారం దాదాపు 62శాతమున్న సన్న,చిన్నకారు కమతాలు నేడు 85.03శాతానికి చేరుకున్నాయి. తెలంగాణా రాష్ట్రంలో 61.96లక్షల హెక్టార్లల్లో 55.54లక్షల కమతాలుగలవు.

నాటికీ – నేటికీ వ్యవసాయ తారతమ్యం :

నాడు వ్యవసాయదారుడంటే జోడెడ్లను కొమ్ముగాగలికి మెలుపుతు,దాపటకట్టిదుక్కిదున్నడం,పెంపుడు జంతువులద్వారా, ఇతర వనరులద్వారా లభించే సహజఎరువును తనపొలంలో చల్లుకోవడం,విత్తనాలను సైతం తావే స్వతహాగా తయారుచేసుకోవడం,వ్యవసాయంలో భాగంగా నాగలి,కర్రు,తలుగు,తాళ్లు,పారా,గుంటుక,గొర్రులా సహాయంతో ఇంటిల్లపాది కలిసి వ్యవసాయం చేసేవారు. పంటపండాక తమకుటుంబ సభ్యులంతా కలిసి కల్లంకట్టి ఎంతో ఆనందంగా ఉత్పత్తిని పొందేవారు. నాటి వ్యవసాయదారులంతా నేడు హృదయవిదారకంగా వలసకూలీలుగా, దినసరి వేతనజీవులుగా పనిచేయడం జరుగుతుంది.నేడు వ్యవసాయదారుంటే పదులఎకరాలలో యంత్రాలతో వ్యవసాయంచేస్తూ సంకరజాతి విత్తనాలతో,కృత్రిమ రసాయనికమందులు వాడుతూ, యాంత్రికరణతో వ్యవసాయత్పులను పొందుతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే నేడు వ్యవసాయమనేది ఒకపెద్ద వ్యాపారంగా మారిపోయింది. చల్లనికారులో తిరిగే ధనవంతులు,కార్పోరేటు కార్పోరేట్ సంస్థలే నేడు వ్యవసాయదారులుగా మారి నాటివ్యవసాయదారులను కూలీలుగా మార్చుకొని,వందలఎకరాలలో అధిక ఉత్పత్తులన్నిచ్చే,అధిక గిట్టుబాటుధర పలికే వాణిజ్యపంటలను,వివిధరకాల పండ్ల తోటలను,అన్నిరకాల కూరగాయలను పండిస్తూ,వాటిని మార్కెట్ చేసుకోవడానికి సైతం తావే పట్టణాలు,నగరాలలో పెద్దపెద్ద భవంతులలోని రంగురంగుల చల్లనిగదులల్లో పెట్టి అధికధరలకు సామాన్య జనానికి అమ్ముకుంటున్నారు.అందుకే నేడు ఆహారోత్పత్తుల పెరుగుదలకు ఇదొక కారణమవుతున్నది. యాంత్రీకరణ వలన,ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలవలన సన్నకారు,చిన్నకారు రైతులకు ఎలాంటి ప్రయోజనంలేకపోగా భూస్వాములు వ్యవసాయం చేయించే వివిధసంస్థలకు మాత్రవే ప్రయోజనం చేకూరుతుంది.మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వ్యవసాయదారులకు ఈ యాంత్రీకరణ వలన లాభాల్ని చేకూర్చకపోగా నష్టాలను తెచ్చిపెట్టడం జరుగుతుంది. దేశంలో ఒకవక్క పంటల పెట్టుబడి ఖర్చులు భాగాపెరిగిపోయాయి. 6నెలలు కష్టపడి పంటపండిస్తే,పండించిన పంట ఉత్పతులకు సరైనాధర ఉండదు.నేటి పంటలకు ఎక్కువ మొత్తంలో ఉత్పత్తి కారకాలను వాడాల్సినవసరం ఏర్పడుతుంది. సంకరజాతి విత్తనాలు, జన్యుమార్పిడిగల విత్తనాల ధరలు రైతులపాలిట భారంగామారాయి. వాణిజ్యపంటలు, నునేగింజల విత్తనోత్పత్తి పూర్తిగా ప్రైవేటు సంస్థలే నిర్వహిస్తున్నాయి.చిన్నకారు రైతులుసైతం నేడు అధికధరలతో కూడిన విత్తనాలువాడి వ్యవసాయం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అనుకోకుండా అతివృష్టి,అనావృష్టి వంటి విపత్తులు సంభవిస్తే రైతులపరిస్థితి అగమ్యగోచరంగా మారి ఆత్మహత్యలు జరగడానికి దారితీసి, వర్ణణాతీతంగా మారుతుంది. ఒకవేళ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పంట సక్రమంగాపండిన,వాటికీ సరైన గిట్టుబాటు ధరఉండదు.ఏ ఒక్కరైతును కదిలించిన అతను వెల్లడించే ఆవేధన ''చెబితే రామాయణమంతా – వ్రాస్తే మహాభారతమంతా'' ఉంటుందనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

నేడు ప్రభుత్వాలే నేరుగా పంటఉత్పత్తిని కొనుగోలు చేస్తున్నాయి. కానీ దీనివల్ల సన్నకారు,చిన్నకారు రైతులకు ఒరిగే ఉపయోగమేమి లేకుండాపోయింది.ఎందుకంటే పండించిన పంటను అమ్మాలంటే కష్టం,ఎప్పుడు కొంటారో కూడా తెలియదు,అక్కడక్కడ ఎవరో ఒక్కరు ధైర్యంచేసి ప్రభుత్వకొనుగోలు మార్కెట్ కు తీసుకెళ్లిన ఎన్నోపరీక్షలు,ఆ ఖర్చు,ఈ ఖర్చు అని,5లేదా 6రోజులపాటు అక్కడేవుండి అమ్మాలనుకున్నా పానుబుక్ అని,అకౌంటని ఎన్నోరకాల ఆంక్షలు విధించడంతో డబ్బు చేతికొచ్చేసరికి "అసలుకే ఎసరు" అన్నట్లుగా తయారయ్యింది.ఇదిలా ఉంటే తాము పండించిన పంటలకు కావాల్సిన పెట్టుబడిని,పంటఉత్పత్తిని వారికే అమ్మాలనే షరతులతో ముందుగానే మధ్యవర్తిత్వం వహించే దళారివ్యక్తుల నుండి తీసుకోవడం జరుగుతుంది. అందుకే,చిన్నకారు రైతులు వ్యాపారస్తులకు కూలీలుగా మారాల్సిన దయనీయ పరిస్థితి,ఒక్కొక్కసారి కూలీసైతం మిగులక అప్పులబారినపడి పాపపువడ్డీతో తలకుమించిన భారంగా తయారవుతుంది.

ప్రభుత్వము చేపట్టవలసిన కార్యక్రమాలు :

1.భూమిలేని నిరుపేదలను గుర్తించి అట్టివారికి కులాలకు అతీతంగా భూమినివ్వాలి. నీటివసతి కల్పించాలి.

2.సన్నకారు,చిన్నకారు రైతులకు వివిధ చెరువులు,కాలువలు త్రవ్వించి నీటివసతి కల్పించాలి.

వర్షపునీటిని ఏమాత్రం వృధాగా పోనివ్వకుండా కాపాడి వ్యవసాయపంటలకు ఉపయోగించే విదంగా సక్రమ ఏర్పాటుచేయాలి.

3.ప్రభుత్వం రైతులకు చేపట్టే ఎలాంటి సంక్షేమ కార్యక్రమమైనా ముందుగా బడుగు బలహీన వర్గాలకు,సన్నకారు,చిన్నకారు రైతులకు ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా ఆ ఫలితాలను పారదర్శకంగా అందేవిదంగా తగు యంత్రాంగ్గాన్ని ఏర్పాటుచేయాలి.

4.వ్యవసాయ నేలలను తనిఖీలు చేసి,ఏ నేలలో ఏ రకమైన పంటలు పండుతాయో పరీక్షలు చేయించి, రైతులకు సూచించి,దానికి కావాల్సిన విత్తనాలను,పెట్టుబడిని సబ్సిడీ రూపంలో అందించి పంటలకు తగిన సూచనలిచ్చే విదంగా వ్యవస్థను రూపొందించాలి.

5.రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే పొలాలవద్దకు వచ్చి ఎలాంటి షరతులు లేకుండా గిట్టుబాటుధర కేటాయించి కొనుగోలు చేయవలిసిన అవసరం ఉన్నది.

6.అతివృష్టి,అనావృష్టి వలన పంటలు నాశనమైతే ప్రభుత్వమే ముందుకువచ్చి,వారికీ చేయూతనిచ్చి,ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనాఉన్నది.

ఏ ప్రభుత్వాలైన వ్యవసాయాభివృద్ధికి ఎలాంటి పథకాలు చేపట్టిన అవి చిన్నకారురైతుల మేలుకోరేవిదంగా ఉండాల్సిన అవసరం వున్నది.ఆ పథక ప్రయోజనాలను ఎప్పటికప్పుడు బేరీజువేసుకోవాలి. ఎందుకంటే దారిద్ర్యరేఖకు దిగువనున్న బడుగు,బలహీన వర్గాలకు చెందిన రైతులు పంటలుపండక ఆర్థికలేమితో, అప్పులపాలై అష్టకష్టాలు పడుతుంటారు. అందుకోసం వీరికొరకు ప్రవేశపెట్టినటువంటి పథకాలపై సంపూర్ణ అవగాహనా కల్పించడానికి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ప్రపంచపు వ్యవసాయాభివృద్ధిలో మనదేశ స్థానం చూసేదానికంటే ముందు చిన్నకారురైతుల ఆర్థికపరిస్థితిని అంచన వేయాల్సిన అవసరం ఉన్నది. అలాగే కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలు భూస్వాములకు,జమీందార్లకు, పెత్తందార్లకు, ఆర్థికంగా బలమైన వ్యవసాయ దారులకు గాకుండా చిన్నకారు, సన్నకారు కమతాలు కలిగిన రైతులకు మేలు జరిగేవిదం గా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనాఉన్నది.


డా.పోలం సైదులు,
9441930361.

# మండల స్థాయి వ్యవసాయ సలహా సంఘ సమావేశం



బెల్లంకొండ: (ప్రజా పాలన) మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు మండల స్థాయి వ్యవసాయ సలహా సంఘ సమావేశం నిర్వహించినట్లు వ్యవసాయ శాఖ అధికారి డి. కృష్ణయ్య తెలిపారు కృష్ణయ్య మాట్లాడుతూ కౌలుకు పంటలు సాగు చేయు ప్రతి రైతు పంట సాగు దారుని హక్కు పత్రం స్థానిక సచివాలయల గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా పొందవచ్చు నన్నారు ఇప్పటివరకు 317 మందికి కౌలు రైతు కార్డు లు అందజేయడం జరిగిందని కార్డులు పొందలేని వారు అయినటువంటి వారు త్వరగా తిన కార్డులు పొందాలని కోరారు పంట నమోదు పంటల బీమా పంట నష్టం పంట ఉత్పత్తులను కనీస మద్దతు ధర పొందుటకు సొంత భూమి లేని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కౌలు రైతులు వైఎస్సార్ రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాలు పంట రుణాలు పొందుటకు తదితర లబ్ధి కొరకు వివిధ సి సి ఆర్ సి కార్డు ఉపయోగపడుతుందని వారు తెలిపారు ఈ సి సి 6 కార్డు కాల్ అపరిమితం 11 నెలలు మాత్రమే వర్తిస్తుందని భూ యజమాని హక్కుదారుడుకి ఎటువంటి భంగం కలగదని వారు తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈ ఈ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ కొత్త విద్యుత్ కనెక్షన్ల కొరకు కావలసిన వారు దరఖాస్తు చేసుకున్నట్లయితే ఉచిత విద్యుత్ పథకం కింద వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు ప్రభుత్వపరంగా ప్రస్తుతం అమలవుతున్న వివిధ పథకాలపై వివరించారు మాజీ ఎంపీపీ పద్మా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ప్రయోజనార్థం ఏర్పాటుచేసిన సలహా సంఘాలు వ్యవసాయ అభివృద్ధి లో రైతుల ప్రయోజనాల కొరకు పని చేయాలని సూచించారు ఎంపీడీవో డీజే నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు రైతులకు చేరవేయడంలో సలహా సంఘాలు ముఖ్యభూమిక పోషించాలని తెలిపారు ఈ కార్యక్రమానికి తురక ఏడుకొండలు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి సలహా సంఘ సభ్యులు మండల రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఫీవర్ సర్వే లో స్పెషల్ ఆఫీసర్లదే పూర్తి బాధ్యత:జిల్లా కలెక్టర్ జె. నివాస్.సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట 2 జులై (ప్రజాపాలన) జగ్గయ్యపేట మున్సి పల్ కార్యాలయంలో ఫీవర్ సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కృష్ణాజిల్లా కలెక్టర్ జె.నివాస్రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను హాజరైనారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూఫీవర్ సర్వే లో స్పెషల్ ఆఫీసర్లదే పూర్తి బాధ్యత అని కృష్ణాజిల్లా కలెక్టర్ జె.నివాస్ పేర్కొన్నారు. సామినేని ఉదయ భా ను ఈ సందర్భంగా మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణం మరియు మండలంలో కోవిడ్ పాజిటివ్ కేసులు ఎ క్కువగా నమోదు అవుతున్నాయని అన్నారు. ప్రభు త్వ అధికారులు గ్రామాల్లో ప్రజా ప్రతినిధులను భాగ స్వామ్యం చేసుకుని ఫీవర్ సర్వే నిర్వహించి పాజిటివ్ రేట్ ను తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ఆర్ సీపీ యువనాయకులు సామినేని వెంకట కృష్ణప్రసాద్, మున్సిపల్ కమీషనర్ సుభాష్ చంద్రబోస్, తహశీల్దార్ రామకృష్ణ, ఎంపిడిఓ జయచంద్ర గాంధీ, ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నా రు.

## దిశ యాప్" గురించి అవగాహన కల్గించినఎస్సై హరిప్రసాద్లిసర్పంచ్ వేల్పుల. పద్మకుమారి





పెనుగంచిప్రోలుజులై2(ప్రజాపాలన) పెనుగంచిప్రోలు ఎస్సై హరి ప్రసాద్, మహిళా పొలిసు సిబ్బంది కలసి పెనుగంచిప్రోలు గ్రామ పోలీస్ స్టేషన్ సెంటర్ లో మ హిళల పై జరుగుచున్న నేరాల నుండి మహిళలు తీసుకొనవలసిన జాగ్రతలు మరియు "దిశ యాప్" గు రించి అవగాహన కల్గించి పెనుగంచిప్రోలు గ్రామము లోని మహిళల చేత "దిశ యాప్"ని ఇనిస్టాల్ చేయిం చినారు,రోడ్డు ప్రమాదాల నివారణ,మోటార్ వాహనా లని నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పినారు,కర్ఫ్యూని ప్రతి ఒక్కరు అమలుపరచాలి అని చెప్పినారు, ఈ కార్యక్రములో ఎస్సైహరి ప్రసాద్ తో పాటు వారి సిబ్బంది,పెనుగంచిప్రోలు మేజర్ గ్రా మం పంచాయతీ సర్పంచ్ వేల్పుల. పద్మకుమారి, గ్రా మ మహిళలు, గ్రామ పెద్దలు పాల్గోనినారు.

## వ్యాక్సినేషన్ సిబ్బందికి ఎనర్జిటిక్ టిన్స్ పంపిణీ



పొన్నూరు,జులై 02, ప్రజాపాలన ప్రతినిధి: రెడ్ క్రాస్ పొన్నూరు సబ్ బ్రాంచ్ అద్వర్యం లో పొన్నూరు పట్టణంలో నిర్వహించిన వాక్సినేషన్ కార్యక్రమం లో పాల్గొన్న హెల్త్ సిబ్బందికి శుక్రవారం కోక్ ఎనర్జీ టిన్స్ అందించారు. హెల్త్ సెక్రెటరీస్, విమెన్ ప్రొటెక్షన్ సెక్రెటరీస్, వార్డ్ అడ్మిన్ సెక్రెటకరీస్, సచివాలయం సిబ్బందికి 200 మందికి కోక కోలా వారి సహకారంతో కోక్ ఎనర్జీ టిన్ లను అందించారు. సచివాలయం సిబ్బంది రెడ్ క్రాస్ వారు చేస్తున్న సేవలను అభినందించారు. రెడ్ క్రాస్ రీజినల్ కోఆర్డినేటర్ కిరణ్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో మాత్రమే బయటకు రావాలని మాస్క్ ధరించి చేతులను తరుచుగా శుభ్రపరుచుకుంటూ కరోనా వ్యాప్తి ని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ రీజినల్ కోఆర్డినేటర్ కిరణ్ సారధ్యం లో వాలంటీర్లు శివ, ఖదీర్, నరేంద్ర, ధర్మ తేజ పాల్గొన్నారు.

## ప్రకాశం బ్యారేజీకి వరద ప్రవాహం



విజయవాడ: కృష్ణా జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. విజయవాడలో శుక్రవారం తెల్లవారుజాము నుంచి వివిధ ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం పడింది. రహదారులపై నీరు నిలిచి చిన్నపాటి కాలువలను తలపిస్తున్నాయి. ప్రకాశం బ్యారేజీకి వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రస్తుతం మూడు టీఎంసీల నీరు ఉంది. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే నీటిని బట్టి బ్యారేజీ గేట్లు ఎత్తే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో నిన్న అర్ధరాత్రి నుంచి వివిధ ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. విజయవాడతోపాటు కృష్ణా జిల్లాలో అనేక చోట్ల వర్షాలు కురవడంతో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులుపడ్డారు. విజయవాడలోని ప్రధాన రహదారుల్లో మోకాలు లోతు నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే ఈ వర్షాల వల్ల పంటలకు ఎంతో మేలు జరుగుతుందని రైతాంగం భావిస్తోంది.

## తెలంగాణ ప్రభుత్వం ఆంధ్ర రైతులకు కృష్ణా నీటి విషయంలో తీవ్రమైన అన్యాయం:ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



నరసరావుపేట,జులై 02, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం ఆంధ్ర రైతులకు కృష్ణా నీటి విషయంలో తీవ్రమైన అన్యాయం చేస్తున్నదని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీశైలం నుండి 30 వేల క్యూసెక్కుల నీటిని తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి కోసం వాడుతున్నారు అని పేర్కొన్నారు, ప్రస్తుతం శ్రీశైలం లో 820 అడుగుల నీటిమట్టం ఉన్నదని అన్నారు సాగర్ లో 530 అడుగుల నీటిమట్టం ఉండగా అక్కడ కూడా తెలంగాణ విద్యుత్ ఉత్పత్తికి 40 వేల క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తుందని మండిపడ్డారు పులిచింతల లోనైనా నీటి నిల్వ ఉండి కృష్ణా డెల్టాకు ఉపయోగపడుతుందని అనుకుంటే కూడా అన్యాయంగా విద్యుత్ ఉత్పత్తికి నీటిని ఉపయోగించే సముద్రంలో సాగునీరు కలిసి వృధా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కృష్ణా రివర్ బోర్డు జీవో ప్రకారం తెలంగాణ ప్రభుత్వం నడుచుకోవాలని సూచించారు, రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో కూడా ప్రాజెక్టు నిర్మించాలని ఆయనను విమర్శించడం తగదని అన్నారు కెబిఆర్ విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేయడం దుర్మార్గమైన చర్య గా ఉందని అన్నారు డ్యాములు వద్ద ఉద్రిక్త వాతావరణం కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి జగన్ ప్రధానమంత్రికి లేఖ రాసి విద్యుత్ ఉత్పత్తి నిలిపివేయాలని కోరడం జరిగిందని తెలిపారు తెలంగాణ ప్రభుత్వ చర్యలను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

## జగన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంను విజయవంతం చేయాలి:ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుభాని



పిట్టలవానిపాలెం,జులై 02, ప్రజాపాలన ప్రతినిధి: గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగన్న స్వచ్ఛ ఈ కార్యక్రమమును విజయవంతం చేయాలని ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుభాని సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 8 వ తేదీ నుండి చేపటే ఈ కార్యక్రమంలో 100 రోజుల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయా సిబ్బంది ప్రత్యేక చొరవ చూపి ఈ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. మండల పరిధిలోని ప్రజలందరికీ తప్పనిసరిగా తడి–పొడి చెత్త వేసేందుకు డస్ట్ బిన్ లను అందజేయాలని చెప్పారు. అలాగే గ్రామాల్లోని ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నిర్మాణంలో అసంపూర్తిగా ఉన్న ఎస్ డబ్ల్యూ పిసి షేడ్లను త్వరితగతిన పూర్తిచేయాలని చెప్పారు. ప్రతి గ్రామ పంచయతీలోని 250 మంది కుటుంబాలకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసుకొని ఆ క్లస్టర్ పరిధిలోని వలంట్రిలు ఒక సచివాలయా ఉద్యోగి ఇంచార్జ్ గా ఉండి ఆ గ్రామానికి పంచాయతీ కార్యదర్శి బాద్యుడిగా ఉండాలని పేర్కొన్నారు. గ్రామాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించి తడి – పొడి చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్ లలో వేసేలా ప్రజలు తెలియజేయాలని అన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయం అయిందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఈ సందర్భంగా ఎంపిడిఓ కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రవాణా, వ్యవసాయ రంగం లపై పెను భారంగా మారనున్న గ్యాసు డీజిల్ ధరలు

### గౌతమ్ బుద్ధా కర్షక సమాఖ్య – డా. యం. సురేష్ బాబు, బి . నాగేంద్ర ప్రసాద్


అనంతపురం, జులై 02, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో రెండవసారి బి జె పి ప్రభుత్వం గద్దె నెక్కిన రెండు సంవత్సరాలలో 92 సార్లు పెట్రోలు డీజిల్ ధరలు పెంచడం, గ్యాసు సిలిండరు పై ఎనిమిది సార్లు పెంచి రెండు లక్షల డెబ్బై వేల కోట్ల రూపాయల రాబడి చేసుకుంది. ఈ జనవరి నెల నుండి 50 సార్లు పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి, గ్యాసు సిలిండర్ పై ఐదు సార్లు భారం మోపింది. తాజాగా ఈ రోజు నుండి 25.50 పెంచి డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర 902 రూపాయలు ఆంధ్ర ప్రదేశ్ లోని ముఖ్య పట్టణాలలో, హైదరాబాదు లో 862 రూ. ప్రభుత్వం విడుదల చేసిన సర్వేల ప్రకారం 73 శాతం ప్రజల సంపద కేవలం 1 శాతం ప్రజలకు చేరుతున్నది. గత పదహారు నెలలుగా సామాన్య ప్రజల ప్రమాణాలు అధోగతి పాలవుతుంటే, అంబానీ, అదానీల లాభం గంటకు 90 కోట్లు ఆస్తుల పెరుగుదల 350 శాతం మరియు 740 శాతంగా ఉంది. కరోనా సమయంలో బడా బాబులు తీసుకున్న అప్పులు 68 వేల కోట్లను రద్దు చేశారు. ప్రతి సామాన్య రైతు ఆదాయం రెట్టింపు చేస్తామని, రైతుకు అందాల్సిన ఇంటరెస్ట్ సబ్వెన్షన్ రెండు శాతం, ప్రాంప్ట్ రీపెమెంట్ ఇన్సెటివ్ ఒక శాతం ఇవ్వడం లేదు. క్రాప్ లాస్, బ్యాంకు రుణాల రద్దు, ఇన్సూరెన్స్ జమ కావడం లేదు. గత రెండు సంవత్సరాలుగా వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు, గుంటకలు, పవర్ స్ప్రేయర్లు , మడకలు, టిల్లర్లు, రోటవేటర్లు తదితర పనిముట్లకు రాయితీ లేదు. రాష్ట్రంలో ఒక్కటంటే ఒక్క ట్రాక్టరు ను కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇవ్వడం లేదు. ఇక మైక్రో ఇర్రిగేషన్ ద్వారా డ్రిప్ పైపులు, లాడర్, డిప్పర్లు, మల్చింగ్ షీట్లు , స్ప్రింక్లర్లు ఇవ్వటం లేదు. రైతులకు పొలంబడి, కొత్త వ్యవసాయ వంగడాలు మెళుకువలు చెప్పే నాథుడే లేదు. ఇంకుడు గుంతలు, ఫార్మ్ పాండ్, ఇంజెక్షన్ వెల్స్, బొప్పాయి , అరటి , జామ ,చీనీ, దానిమ్మ తదితర పంటలకు రుణాలు లేవు. ఆత్మ, నాబార్డ్ ఆఫిసులు ఎక్కడున్నాయో రెవెన్యూ అధికారులకే తెలియదు. జిల్లాలో నాబార్డ్ వలన బహుజన సన్నకారు రైతులకు ఒక్కరు కూడా లబ్ది దారులు లేక పోవడం శోచనీయం. ప్రభుత్వ పథకాలు. సంపన్న వర్గాలకు కోల్డ్ స్టోరేజీలకు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు కోట్ల రూపాయలు ఇస్తారు కాని పేద మధ్యతరగతి ప్రజలకు లక్ష రూపాయలు ఇవ్వరు. డీజిల్ , పెట్రోల్ రేట్లు పెంచడంతో వ్యవసాయ అనుబంధ రంగాలు పూర్తిగా దివాళా తీసి ప్రత్యామ్నాయం లేక తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనవుతున్నారు.

## జగనన్న కాలనీ లను సమగ్రంగా అభివృధి చేస్తాం ఎమ్మెల్యే "ఎర్రకోట చెన్నకేశవరెడ్డి"



ఎమ్మిగనూరు జులై 02, ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక ఎమ్మెల్యే స్వగృహం నందు ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం మండలాల హౌసింగ్ శాఖ అధికారులతో జగనన్న కాలనీలలో చేపట్టబోయే అభివృధి కార్యక్రమాల గురించి సమీక్ష సమావేశం నిర్వహించిన శాసన సభ్యులు "ఎర్రకోట చెన్నకేశవరెడ్డి" గారు, ఎమ్మెల్యే గారి సమక్షంలో జగనన్న కాలనీ లలో ప్రభుత్వం సమకూర్చనున్న సదుపాయాల గురించి కూలంకషంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ సంజయ్ రాయుడు గారు, స్పెషల్ ఆఫీసర్ మల్లేశప్ప గారు, ఏఇ లు ప్రసాద్ గారు, గోవింద్ రాజు, ధర్మాకారి నాగేశ్వరరావు, సయ్యద్ చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల భర్తీకి నోటిఫికేషన్: ఎంపిడివో



వేటపాలెం, జులై 02, ప్రజాపాలన ప్రతినిధి: వేటపాలెం మండల పరిధిలో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్ల పోస్టుల భర్తీకి ఎంపీడీఓ కె నేతాజీ శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో వివిధ కారణాలతో తొలగించిన వాలంటీర్ల ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. కొత్త పేట –3 వ సచివాలయంలోని క్లస్టర్ 14 ఓసీ పురుషుడు, క్లస్టర్ 16 ఓసీ పురుషుడు, క్లస్టర్ 18బిసీ పురుషుడు, దేశాయిపేట –3 సచివాలయంలోని క్లస్టర్ 29 బిసీ పురుషుడు ఖాళీలను భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. 5వ తేదీ వరకు దరఖాస్తు స్వీకరిస్తామని, 6న వాటిని పరిశీలించి 7వ తేదీన ఎంపిక కమిటీచే ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంటర్యూ నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన వలంటీర్లు 10న విధుల్లో చేరతారని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## రెవిన్యూ అనుమతి



పిట్టలవాని పాలెం జులై 02, ప్రజాపాలన ప్రతినిధి : పిట్టలవానిపాలెం మండలం లో ఇసుక మాఫియా ఆగడాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయి. ఇదేమని అడిగిన పాత్రికేయులపై దౌర్జన్యానికి పాల్పడుతూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు. పిట్టలవానిపాలెం మండలం కొత్త పాలెం గ్రామం శివారులో 212 / 5 సర్వేనెంబర్ లో ఇంటి నివేశన స్థలం చేసుకునేందుకు రెవెన్యూ శాఖ నుంచి అక్కల వెంకటరెడ్డి 60 క్యూబిక్ మీటర్ల బుసక ను తీసుకునేందుకు రెవెన్యూ శాఖ నుంచి అనుమతి పొందారు. అయితే అనుమతి పొందిన ప్రదేశంలో రెండు అడుగుల లోతులో తీసుకునేందుకు అనుమతి ఇచ్చారు. అనుమతి తీసుకున్న ప్రదేశాన్ని వదిలి మరోచోట ఇప్పటికే చెరువు గా ఉన్న ప్రదేశాన్ని ఐదు నుంచి ఆరు అడుగుల లోతు బుసక తీస్తూ వేలల్లో ట్రక్కుల ఇసుకను డంప్ చేశారు. గ్రామ పంచాయతీ నుంచి ఒక ట్రక్కు 160 రూపాయలు చెల్లించి అనుమతి తీసుకోవాల్సి ఉంది .అయితే గ్రామపంచాయతీ వారు ఇప్పటివరకు 20 క్యూబిక్ మీటర్లకు అవసరమైన స్లిప్ లను మాత్రమే సదరు వ్యక్తికి అందజేశారు. 20 స్లిప్ అడ్డం పెట్టుకుని వేల ట్రక్కులను ఇసుక పరిసర గ్రామాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో పంచాయతీ ఆదాయానికి లక్షల్లో గండిపడుతుంది. ఈ విషయంపై ప్రశ్నించిన పత్రికా విలేకరులపై కొత్త పాలెం గ్రామ సర్పంచ్ దోమ వెంకటేశ్వర్ రెడ్డి ప్రవర్తించిన తీరు విస్మయానికి గురి చేసింది. నా గ్రామం నా ఇష్టం మీరెవరో నా గ్రామం లో ఫోటోలు తీయడానికి అని ప్రశ్నించారు. దీనికి ప్రధాన కారణం అధికారులు పనితీరని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి . ఇప్పటికైనా సంబంధిత అధికారులు విషయాన్ని పరిశీలించి గ్రామ పంచాయతీకి రావలసిన ఆదాయానికి గండి పడకుండా చూడటంతోపాటు భూగర్భ జలాలు అంతరించకుండా చూడాలి అని మండల, పరిసర గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పేదవాడి సొంత ఇంటి కల వైసీపీ తోనే సాధ్యం

**– బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్, వైసీపీ కౌన్సిలర్ సూరగాని లక్ష్మి**



చీరాల(ఒంగోలు) : పేదవాడి ఇంటి కల వైసీపీతోనే సాధ్యం అని, రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం నవరత్నాలు పేరుతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటుగా ఇంటి కలను, తమ ప్రభుత్వం నెరవేరుస్తుంది అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఐదవ వార్డు వైసీపీ కౌన్సిలర్ సూరగాని లక్ష్మి అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటి నిర్మాణాలు శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా, పట్టణంలోని ఐదవవార్డులో హౌసింగ్‌లోన్‌కు ఎంపికయిన లబ్ధిదారుడు చిలుకోటి వెంకటసుబ్బారావు, ఇంటి శంకుస్థాపన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలఅభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ న్నారన్నారు.. సొంత ఇంటి నిర్మాణం ప్రతి ఒక్కరి కల అని, వాటిని నెరవేర్చే దిశలో ఇంటి స్థలాలను కేటాయించడంతో పాటు, ప్రభుత్వమే ఇంటినిర్మాణాలకు, హౌసింగ్‌లోను అందిస్తున్నది అన్నారు. అందులోభాగంగా హౌసింగ్‌లోన్ లబ్ధిదారుడు చిలుకోటిసుబ్బారావు తన సొంతఇంటిస్థలంలో ఇంటి నిర్మాణానికి రూ. 1,80,000 అందజేస్తున్నదిన్నారు. తమ వార్డులో 33మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు. కార్యక్రమంలో ప్లానింగ్ విభాగ సిబ్బంది అరుణ, సానిటరీసెక్షన్ మమత, ఇంగినీరింగ్‌విభాగం నీలిమ, టౌన్‌ప్లానింగ్ అరుణ, హౌసింగ్‌విభాగం వర్క్ ఇన్స్పెక్టర్ వసంతకుమారి పలువురు పాల్గొన్నారు.

# వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు



కంచికచర్ల జులై 2(ప్రజాపాలన :ప్రత్యేకకథనం: వర్షం కు రిస్తేనే నేలతల్లి తడిస్తేనే పరిణామానికి వికాసం పుడమి వర్షధారలతో పులకిస్తేనే,నదులు,కాలువలు నిండేది. ఏరువాక సాగాలి,నాటు పడాలి,పంటలు పండాలి,గాదెలు నిండాలి,అన్నదాత కంటతడి ఆగాలి, రైతు బ్రతకాలి రైతు ఆశ బ్రతకాలి,మన కడుపు నిండాలిపలు గ్రామాల్లో గత రెండు రోజులుగా ఉరుములు మెరుపులుతో కూడిన వర్షం రావడంతో పలు ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షం రాకతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఇప్పటికే రెండు రోజులుగా కురిసిన వర్షాలు అన్ని రకాల పంటల సాగుకు అనుకూలంగా ఉన్నాయి. వర్షం రావడం వల్ల రైతులు ఇప్పటికే దుక్కి దున్నిన పొలాల్లో విత్తనం వేసేందుకు సిద్ధం అయ్యారు. కొంత మంది రైతులు దుక్కులు దున్ని చదును చేస్తున్నారు. ఇప్పటివరకు తొలకరి వర్షాలు మొదలు కావడంతో రైతులు విత్తనాలు, రసాయన మందుల కొనుగోలుకు సిద్ధం అయ్యారు. తొలకరి వర్షాలకు భూములను చదును చేసిన అన్నదాతలు వరి,పత్తి, మొక్కజొన్న, కంది, పెసర, మినుము, పంటల విత్తనాలు సాగుచేస్తున్నారు కాని గత కొన్ని ఏళ్లుగా వర్షాల రాకలో అనిశ్చితి నెలకొంటోంది. గడచిన అయిదారు సంవత్సరాల అనుభవాల్ని పరిశీలిస్తే జూన్ రెండో భాగం, జూలై మాసాల్లో రావాల్సిన వర్షాలు జూలై రెండో భాగం, ఆగస్టు ఒకోసారి సెప్టెంబరు నెలల్లో భారీగా కురుస్తున్నాయి. ఇటీవల ఏడాది పొడుగునా అడపా దడపా వర్షాలు పడుతూనే ఉన్నాయి. తేమ శాతం పెరిగి వర్షాలకు డోకా ఉండటం లేదు, ఎటొచ్చీ వానలు కురిసే సమయమే సరిగా లేక రైతు గందరగోళానికి గురవుతున్నాడు. పరిస్థితులను గ్రహించి పంటల ఎంపిక, విత్తే సమయం, భరోసా ఇచ్చే గట్టి వర్షాల వరకు వేచిచూడటం, అంతర పంటలు తదితరాల్లో వ్యూహాలు ఎత్తుగడలను మార్చుకోవాల్సి ఉంది. వ్యవసాయ శాఖ అప్రమత్తమై రైతులతో నిరంతర సంప్రదింపు జరపాలి. గరిష్ట ప్రయోజనం కలిగేలా సూచనలు, సలహాలు ఇవ్వాలి. ఖరీఫ్ సీజన్ మొదలు కావడంతో రైతులు రుణాల కోసం ఇప్పటికే బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. సకాలంలో బ్యాంకుల నుండి రైతులు రుణాలు పొందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. సొమ్మొకడిది సోకొకడిది అనే చందాన పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక నష్టపోతున్న రైతుని మరింత బక్కచిక్కిన పలచగా దళారీలు మార్చేస్తున్నారు. పెట్టుబడి రాక ఇబ్బందులు పడే రైతులను దళారీలు మరింత పీక్కుతింటున్నారు. దళారీ వ్యవస్థను నిర్మూలించి సరాసరి రైతు నుండి పండిన ప్రతీ పంటకు సరైన గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు. రైతులకు ఎల్లప్పుడు వ్యవసాయ సహాయకులు రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంటారు వ్యవసాయ అధికారి రెంటపల్లి సురేష్ ప్రస్తుతం కురిసిన వర్షాలు అన్ని పంటలకు అనువైనదని రైతులకు ఎల్లప్పుడు వ్యవసాయ సహాయ సిబ్బంది రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంటారని వ్యవసాయ శాఖ అధికారి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతంఅన్నిరైతు భరోసా కేంద్రాలలో బిపిటి5204(సాంబ మసూరి ఎమ్ టి యు 1061 వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కేజీ కి 5 రూపాయల సబ్సిడీతో రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వరి విత్తనాలు తీసుకునే రైతులు ఆధార్ ,పట్టా పాస్ బుక్ జిరాక్స్ తో సమీప రైతు భరోసా కేంద్రానికి వెళ్లాలని ఆయన సూచించారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షం అన్ని పంటలకు అనువుగా ఉంటుందని ఇప్పటికే సుమారు 20 రోజుల క్రితం వేసిన పెసర, మినుము పంటలో లద్దెపురుగు కనిపిస్తుందని, నివారణకు తయోడికార్బ్ (లార్విన్ ) పొడి లేదా నోవాల్యూ రన్ (రేమాన్ ) పురుగు మందు పిచికారి చేయాలని సూచించారు. ఈ వర్షాలకు ఆరుతడి పంటలలో నీరు నిల్వ ఉండకుండా బయటికి తీసివేయాలని తెలిపారు. మొక్కజొన్న పంటలు కత్తెర పురుగు ఎక్కువగా ఆశిస్తుంది అని దీని నివారణకు ఇమామెక్టిన్ బెంజోయెట్ (ప్రొక్లైమ్) పురుగు మందు లేదా స్పినోటొరం (డెలిగేట్) పురుగు మందు మొక్కజొన్న మొవ్వలలో పడి తడిచేలా పిచికారి చేయాలని ఆయన తెలిపారు. ఇతర పంటల విషయంలో సలహాలు సూచనల కోసం మండల రైతు భరోసా కేంద్రం లో అందుబాటులో ఉంటామని స్వయంగా నైనా లేదా చరవాణి ద్వారా నైనా తనను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## చీరాల ఇంజనీరింగ్ కాలేజి నూతన ప్రిన్సిపాల్ గా, డా.పి. రవికుమార్



చీరాల(ఒంగోలు) : స్థానిక చీరాల ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ గా, డా.పి.రవికుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలోని విశ్వామిత్ర సెమినార్ హాల్ నందు స్వాగత ఏర్పాట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల గ్రూప్ ఆఫ్ కాలేజిస్ సి.ఇ.ఒ. వలివేటి మురళీ కృష్ణ స్వాగతోపన్యాసం చేస్తూ , ఒక మంచి వ్యక్తిని, కార్యదక్షుడిని సి.ఇ.సి. ప్రిన్సిపాల్ గా నియమించడం, హర్షించదగ్గ విషయమని తెలిపారు. 30 సంవత్సరములకు పైగా అనుభవమున్న, డా.పి.రవికుమార్ గతంలో 12 సంవత్సరములు సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజిలో, గెయిట్ కాలేజీలో మరియు ఎ.యం.ఆర్. కాలేజీలో ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించివున్నారన్నారు. స్టాఫ్ మరియు యాజమాన్యం సహాయ సహకారలతో పిల్లల భవిష్యత్తు, ఘనంగా ఉండేట్లు విద్యా బోధన, ఉద్యోగశిక్షణ, క్రమశిక్షణ తదితర అంశాలపై దృష్టిపెడతానని ప్రిన్సిపాల్ డా. పి.రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ వై.వేణుబాబు, ఆల్డస్ ఇంటెర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ డోలామణి, వివిధ విభాగాధిపతులు, కాలేజి బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొని నూతన ప్రిన్సిపాల్ కు శుభాకాంక్షలు తెలియచేసారు.

# వైఎస్ జగన్మోహనరెడ్డి బస్ ప్రాంగణంగా నామకరణం చేయాలి

**శిలాఫలకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని**

**గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ కు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా అతీగతీ లేదు**

**బస్టాండ్ ను ఎవరు నిర్మించారో ప్రజలకు తెలియాలి**

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని**



గుడివాడ, జులై 02, ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణాజిల్లా గుడివాడలో నిర్మించే ఆర్టీసీ బస్టాండ్ కు వైఎస్ జగన్మోహనరెడ్డి బస్ ప్రాంగణంగా నామకరణం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. శుక్రవారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి రాష్ట్ర రవాణా, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) తో కలిసి మంత్రి కొడాలి నాని భూమిపూజ, శంఖుస్థాపన, శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ అంటే ఎన్టీఆర్ పేరు చెబుతారని, చాలా మంది దొంగలున్నారని విమర్శించారు. వారంతా ఐదేళ్ళకో, పదేళ్ళకో జనం మర్చిపోతారని, వాళ్ళకు మతిమరుపు ఉందనుకుని ఫీలవుతుంటారన్నారు. కొన్నేళ్ళ తర్వాత గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ ను వేమే కట్టామని చెప్పుకుంటారన్నారు. హైదరాబాద్ లో శంషాబాద్ ఎయిర్ పోర్ట్, రింగ్ రోడ్డును తానే వేశానని చంద్రబాబు చెప్పుకోవడం రాష్ట్ర ప్రజలంతా విన్నారని చెప్పారు. ఇవన్నీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో వేశారని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఏ మంచి కార్యక్రమం జరిగినా వేమే చేశామని చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో పదేళ్ళ తర్వాత నేనే వెళ్ళి గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ కు శంఖుస్థాపన చేశానని, ఆ తర్వాత ప్రారంభోత్సవం కూడా చేశానని చంద్రబాబు చెప్పుకుంటాడన్నారు. గుడివాడను సొంత ఊరు అని చెప్పుకునే చంద్రబాబు వల్ల ఇటువంటి ప్రమాదాలు కూడా ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో గుడివాడలో ఆర్టీసీ బస్టాండ్ ను ఎవరు ప్రారంభించారు, ఎవరు పూర్తిచేశారనే విషయాలు ప్రజలకు తెలియాల్సి ఉందన్నారు. 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు హయాంలో తెలుగుదేశం పార్టీ సొంత గడ్డ అని చెప్పుకునే గుడివాడలో ఆర్టీసీ బస్టాండ్ ను అతీగతీ లేకుండా చేసిగాలికొదిలారన్నారు. చంద్రబాబుకు, తెలుగుదేశం పార్టీని అభిమానించే కొంత మంది పిచ్చోళ్ళకు గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ ను ఎవరు నిర్మించారో తెలియాలన్నారు. భవిష్యత్తులో తామే నిర్మించామని చెప్పుకోకుండా బస్టాండ్ కు వైఎస్ జగన్మోహనరెడ్డి గారి బస్సు ప్రాంగణం అని నామకరణం చేయాలని మంత్రి పేర్ని నానిని కోరారు. అలాగే రాష్ట్ర రవాణా, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పేర్ని నాని కూడా తనదైన శైలిలో స్పందించారు. భవిష్యత్తులో చంద్రబాబు గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ ను తన హయాంలోనే నిర్మించానని చెప్పుకునే పరిస్థితి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. 2014 ఎన్నికలకు ముందు పాదయాత్రగా గుడివాడ మీదుగా వెళ్తూ శరత్ థియేటర్లోని వైసీపీ కార్యాలయంలో మంత్రి కొడాలి నాని వైపు చూడకుండా ఎదురుగా చూడడం వల్ల చంద్రబాబుకు ఆర్టీసీ బస్టాండ్ కన్పించిందని, అధికారంలోకి వచ్చిన వెంటనే బస్టాండ్ కు నిధులు విడుదల చేశానని, ఆ తర్వాత పూర్తయిందని చెప్పుకునే అవకాశం ఉంటుందన్నారు. మంత్రి కొడాలి నాని కోరిక మేరకు గుడివాడలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి పెద్దఎత్తున నిధులను మంజూరు చేయడం జరిగిందని, ఇక్కడ బస్సు ఆపరేషన్స్ ను ఆపకుండా గ్యారేజ్ ను నిర్మించడం, గ్యారేజ్ నిర్మాణం పూర్తయిన తర్వాత బస్టాండ్ ను నిర్మించడం జరుగుతుందన్నారు. కొద్దిరోజుల్లో గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ కు వైఎస్ జగన్మోహనరెడ్డి బస్సు ప్రాంగణంగా నామకరణం చేస్తూ జీవోను విడుదల చేస్తామని మంత్రి పేర్ని నాని కార్మికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ చైర్మన్, ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు, కృష్ణా రీజియన్ ఆర్ఎం జీ నాగేంద్రప్రసాద్, జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు, డిపో మేనేజర్ జీ రాజేష్ కుమార్, డీసీటీఎం సుకుమార్ , సీఎంఈ జాన్ సుధాకర్, ఎడ్మిన్ కే కోటేశ్వరరావు, ఈడీ ఆపరేషన్ బ్రహ్మానందరెడ్డి, పీటీడీ వైఎస్సార్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు దారం ఏడుకొండలు, డిపో కార్యదర్శి సీవీకే రావు, అధ్యక్షుడు ఎంఎస్ రాజు, అదనపు కార్యదర్శి మూర్తి, మహిళా కార్యదర్శి జీ రాజకుమారి, సీనియర్ నాయకులు బీఎన్ కోటేశ్వరరావు, పీఎంకే రావు, వైసీపీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు మండలి హనుమంతరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, నాయకులు పాలడుగు రాంప్రసాద్, కసుకుర్తి బాబ్జి, పెయ్యల ఆదాం, మట్టా జాన్ విక్టర్, మాదాసు వెంకటలక్ష్మి, అల్లం సూర్యప్రభ, పడమట సుజాత, పొట్లూరి వెంకట కృష్ణారావు, గిరిబాబాయ్, మల్లిపూడి శ్రీనివాస చక్రవర్తి, మెండా చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.


## పౌష్టికాహారం తీసుకోవటం అత్యవసరం



చీరాల(ఒంగోలు) : కరోనామహమ్మారి బారిన పడకుండా ఉండాలంటే, పౌష్టికాహారం క్రమంతప్పకుండా తీసుకోవటం అత్యవసరమని, పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకటసుబ్బారావు అన్నారు. పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో, మహిళలకు పౌష్టికాహారవిలువలు తెలియచేస్తూ, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం, కొవ్వు పదార్థాలు తక్కువగా ఉండే, పొటాషియం,ఫైబర్ కలిగి ఉండినపదార్థాలు తీసుకోవాలని, విటమిన్ డి లభించే పోషకాలు కలిగిన పదార్థములు వండుకొని,వేడి వేడిగా భుజించాలని, పౌష్టికాహార ఆవశ్యకతపై మహిళలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. .అనంతరం కార్బోహైడ్రేట్స్ కలిగిన పదార్థాల కంటే, పీచుపదార్థాలు అధికముగా కలిగినఆహారం తీసుకోవడం మంచిది అని తెలియజేస్తూ ,30మందికి పైగా హాజరైన మహిళలకు, ఉచితంగా పుట్టగొడుగులు పంపిణీ చేశారు .పుట్టగొడుగులు వల్ల విటమిన్ డి అధికముగా లభిస్తుందని, అదేవిధంగా వాటిలో విటమిన్ బి అధికముగా ఉంటుందని, సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు వివరించారు. మహిళలు తమబిడ్డలకు, కుటుంబ సభ్యులకు పౌష్టికాహార విశిష్టత తెలిపి,పౌష్టికాహారం స్వీకరించేలా వారికి తెలియచేయాలని చంద్రశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ప్రసాద్, సభ్యులు, మస్తాన్ రెడ్డి, చంద్రశేఖర్, మరియు మహిళలు మస్తానమ్మ, సుబ్బులు,సునీత, ఇందిరా,ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ ఆఫ్ చీరాల నూతన అధ్యక్షులుగా దోగుపర్తి వెంకట సురేష్

**– ఈ నెల 4వ తేదీన నూతన కమిటీప్రమాణ స్వీకారం**



చీరాల(ఒంగోలు) : రోటరీక్లబ్ ఆఫ్ చీరాల నూతన కమిటీ అధ్యక్షులుగా దోగుపర్తి వెంకట సురేష్, కార్యదర్శిగా పోలుదాసు.రామకృష్ణ లు, ఈనెల 4వతేదీ రోటరీక్లబ్‌లో జరిగే కార్యక్రమంలో ప్రమాణస్వీకారం చేయనున్నారు. వీరితోపాటు కోశాధికారిగా బి బాల గోకుల్ కుమార్, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, ప్రముఖ సీనియర్‌న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లుగా, ప్రస్తుత అధ్యక్ష, కార్యదర్శులు యర్రం.హరినాథ్‌రెడ్డి, డాక్టర్ ఎం.వి.రమణ రావు లు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవం కార్యక్రమానికి, రోటరీ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ పీ.శివన్నారాయణ హాజరవుతారని, నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.

**– నూతన కమిటీ నియామకం పట్ల ప్రజల హర్షం**

నూతన అధ్యక్ష కార్యదర్శులు గా ప్రమాణ స్వీకారం చేయనున్న దోగు పర్తి వెంకట సురేష్ పోలుదాసు రామకృష్ణ లు గతంలో రోటరీ క్లబ్ ప్రతినిధులుగా విశిష్ట సేవలు అందించడంతో పాటు కరోనా కష్టకాలంలో రోటరీ క్లబ్ ద్వారా లెక్కలేనన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి రోటరీ క్లబ్ పేరు ప్రతిష్టలను రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపించేలా చేశారు అటువంటి సామాజిక సేవా దృక్పథం ఉన్న వారు మళ్లీ బాధ్యతలు స్వీకరించటం ద్వారా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతారని వారి నియామకం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చెల్లికే న్యాయం చేయలేని సీఎం రాష్ట్రానికి అవసరమా: అనిత



అమరావతి: మహిళలను కాపాడటం చేతకాకుంటే సీఎం జగన్ తక్షణమే పదవికి రాజీనామాచేయాలని టీడీపీ మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత డిమాండ్ చేశారు. ఆడబిడ్డలను కాపాడలేని సీఎం రాష్ట్రానికి అవసరమా? అని ఆమె వ్యాఖ్యానించారు. పోలీసులు కూడా ఈ అసమర్థ సీఎం పాలనలో విధినిర్వహణ మరిచారా? అని ప్రశ్నించారు. దిశ యాప్ పేరుతో హడావుడి తప్ప ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీ వెళ్లి కేసుల గురించి మాట్లాడుకోవడం తప్ప ఆడబిడ్డల రక్షణకోసం తెచ్చిన చట్టాన్నిఆమోదించమని కోరారా అని ప్రశ్నించారు. సొంత చెల్లికి న్యాయం చేయలేని సీఎం, రాష్ట్ర ఆడబిడ్డలను రక్షిస్తారా అని వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మాయవతికి ముందున్నది ముళ్లబాటేనా..?

లక్నో, జూలై 2, :కీలకమైన ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీకి వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చిల్లో జరగనున్న ఎన్నికలకు అన్ని పార్టీలు సమాయత్తమవుతున్నాయి. అధికార బీజేపీ ఆ దిశగా సంస్థాగత మార్పులు చేపట్టింది. ఇందులో భాగంగా బ్రాహ్మణ ఓట్లను ఆకట్టుకునేందుకు ఆ వర్గానికి చెందిన జితిన్ ప్రసాదకు పార్టీ కాషాయ కండువా కప్పింది. పార్టీ ఉపాధ్యక్షుడిగా మాజీ ఐఏఎస్ అధికారి ఎ.కె.శర్మను నియమించింది. శర్మ గుజరాత్ కేడర్ అధికారిగా గతంలో మోదీ హయాంలో సివిల్ సర్వెంట్ గా పనిచేశారు. మాజీ ముఖ్యమంత్రి, యువ నాయకుడు అఖిలేష్ యాదవ్ నాయకత్వంలోని సమాజ్ వాదీ పార్టీ ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయంతో మంచి ఊపులో ఉంది. సుప్త చేతనావస్థలో ఉన్న హస్తం పార్టీ గురించి ప్రస్తావించనక్కర్లేదు. మాయావతి నాయకత్వంలోని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) పరిస్థితి దయనీయంగా ఉంది.నాలుగుసార్లు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన మాయావతి ఒకప్పుడు ప్రజా బాహుళ్యంలో మంచి పట్టున్న నాయకురాలు. దళితుల ఆశాజ్యోతిగా చరిత్రకెక్కారు. దేశంలో తొలి దళిత మహిళా ముఖ్యమంత్రిగా పేరొందారు. భావి ప్రధానిగానూ గుర్తింపు పొందారు. 1995లో, 1997లో, 2002లో మూడోసారి ముఖ్యమంత్రి అయిన మాయావతి వివిధ రాజకీయ కారణాలతో, తగినంత బలం లేక అర్థంతరంగానే పదవి నుంచి వైదొలగారు. 2007లో సొంత బలంతో సంపూర్ణ మెజార్టీ సాధించిన ఆమె 2012 వరకు అయిదేళ్ల అధికారంలో కొనసాగారు. 2012 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి మాయావతి ప్రభ మసకబారడం మొదలైంది. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గాలిలో మాయావతి సమాజ్ వాదీ పార్టీతో పొత్తు పెట్టుకున్నప్పటికీ కేవలం 19 సీట్లే పరిమితమైంది.రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ పాల్పడ్డారన్న అభియోగాలతో మాయావతి 11మంది ఎమ్మెల్యేలను బహిష్కరించారు. మరొక సీటుకు జరిగిన ఉప ఎన్నికల్లో పార్టీ ఓడిపోయింది. ఇప్పుడు మిగిలింది కేవలం ఏడుగురు ఎమ్మెల్యేలే. అంటే దాదాపు కాంగ్రెస్ పరిస్థితి లాంటిదే. బహిష్కృత ఎమ్మెల్యేలు సమాజ్ వాదీ పార్టీలో చేరనున్నారు. ఇటీవలే వారు ఆ పార్టీ అధినతే అఖిలేష్ యాదవ్ ను కలిశారు. ఆమెతో పొత్తు పెట్టుకునేందుకు ఏ పార్టీ సిద్ధంగా లేదు. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్పీ, బీఎస్పీ కలసి పోటీచేశాయి. ఎస్పీ 47, బీఎస్పీ 19 సీట్లు సాధించాయి. 2019 పార్లమెంటు ఎన్నికల్లో మళ్లీ రెండు పార్టీలు పొత్తు పెట్టుకున్నాయి. బీఎస్పీ 10 సీట్లు తెచ్చుకోగా, ఎస్పీ 5 సీట్లకే పరిమితమైంది. తమ ఓట్లు బీఎస్పీకి బదిలీ అయ్యాయని, అయితే బీఎస్పీ ఓట్లు తమకు పడలేదన్నది ఎస్పీ ఆరోపణ. అందువల్లే రేపటి అసెంబ్లీ ఎన్నికల్లో మాయావతితో పొత్తు ప్రసక్తి ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ స్పష్టం చేయడం గమనార్హం.

గత నెలలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మాయావతి పార్టీ ఘోరంగా ఓడిపోయింది. మొత్తం 3050 సీట్లకు 782 సాధించి అఖిలేష్ పార్టీ అగ్రస్థానంలో నిలిచింది. 580 సీట్లతో బీజేపీ రెండో స్థానంలో, 300కు పైగా సీట్లతో బీఎస్పీ మూడో స్థానంలో నిలిచింది. రాష్ట్ర వ్యాప్తంగా ఘోరంగా దెబ్బతిన్న పార్టీ ఒక్క బుందేల్ ఖండ్ ప్రాంతంలోనే పార్టీ కొంతవరకు ప్రభావాన్ని చూపింది. ఈ ఫలితాలు రేపటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభావం చూపగలవనడంలో సందేహం లేదు. పార్టీ నుంచి కీలక నేతలు వైదొలగడం, మాయావతి (65)కి వయసు మీదపడటం తదితర కారణాల వల్ల పార్టీ ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ప్రజల ఆదరణ గల నేతలు లేకపోవడం పార్టీకి పెద్దలోపంగా చెప్పవచ్చు. కేవలం దళితుల ఓట్లతోనే అసెంబ్లీ ఎన్నికల్లో గట్టెక్కలేమన్న వాస్తవాన్ని పార్టీ గ్రహించింది. ఈ నేపథ్యంలో మాయావతి ముందన్నది ముళ్లబాటే అన్నది రాజకీయ విశ్లేషకుల అంచనాను తోసిపుచ్చలేం

# రాజుకుంటున్న సింహాచలం భూములు

విజయనగరం, జూలై 2, :మాన్సస్ ట్రస్టు ఛైర్మన్ పదవి నుంచి ఇటీవల కోర్టు ఉత్తర్వులతో సంచయితా గజపతిరాజు వైదొలగి, మళ్లీ పూసపాటి అశోక గజపతిరాజు పున: నియామకం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం సింహాచలం దేవస్థానం భూముల్లో గతంలో జరిగిన అక్రమాలను, అశోక గజపతిరాజు ట్రస్టు ఛైర్మన్గా గతంలో చేసిన పనులను వెలికితీసే పనిని తాజాగా ముమ్మరం చేసింది. దీంతో వివాదం మరలా 'రాజు'కుంటోంది. సింహాచలం దేవస్థానం, మాన్సాస్ ట్రస్టుకు సంబంధించి సుమారు 748 ఎకరాల భూమిని నిబంధనలు పాటించకుండా కబ్జా చేసే వ్యవహారంపై పూర్తిస్థాయిలో ప్రభుత్వం విచారణ ప్రారంభించింది. విజయనగరం, విశాఖపట్నం జిల్లాల జాయింట్ కలెక్టర్లే నేరుగా సర్వే చేసేలాగ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 29న ఆదేశించింది. విజయనగరం జిల్లా కొత్తవలస, విశాఖలోని భీమునిపట్నం ప్రాంతంలో ఈ అన్యాక్రాంతం అయిన భూముల్లో ప్రాథమికంగా 36 ఎకరాలు గుర్తించినట్లు తెలుస్తోంది.. ఈ మొత్తం 748 ఎకరాలపై కోర్టుకు సమర్పించిన ఆధారాలన్నిటితో పాటు అశోక్గజపతిరాజు ఛైర్మన్గా ఉన్న కాలంలో జరిగిన మరిన్ని అక్రమాలు బయటకొస్తాయంటూ వైసిపి నేతలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయనగరం జేసి కిశోర్బాబు, విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్రెడ్డికి ఈ విచారణ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. వీరు ఇచ్చే నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు, ఈ భూ అవకతవకలకు పాల్పడిన పెద్దల పాత్రను బహిర్గతం చేస్తామంటూ విశాఖలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి, రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సంయుక్తంగా ఉద్ఘాటించారు. ఇదెవరిపైనా కక్ష సాధింపు కాదని, అది ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. తర్వాత పంచ గ్రామాల భూ సమస్యకు సైతం సులభంగా పరిష్కారం లభిస్తుందని, సింహాచలం పంచ గ్రామాలకు చెందిన భూ సమస్యపై వివాదం కోర్టులో పెండింగులో ఉందని, ఈ కేసును అడ్వకేట్ జనరల్ (ఎజి) హైకోర్టు ధర్మాసనానికి నివేదించినట్లు విజయసాయిరెడ్డి తాజాగా స్పష్టం చేశారు. అంతేగాక సింహాచలం దేవస్థాన భూముల్లో నివాసాలుంటున్న సుమారు 12 వేల మందికి రెగ్యులరైజేషన్ ప్రక్రియను ప్రభుత్వం చేపడుతుందన్నారు. గతంలో అశోక్గజపతిరాజు మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్గా దీన్ని జరగకుండా, చంద్రబాబు పాలనలో వీరిద్దరూ అడ్డుకున్నారన్నారు. కోర్టు ఉత్తర్వులు జులై (2021)లో రానున్నాయి. దీంతో పంచ గ్రామాల్లో నివాసం ఉండే వారి భూ క్రమబద్దీకరణకు చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. ఎస్టేట్ ఎబాలిషన్ యాక్ట్ అమల్లోకి వచ్చిననాటి నుంచి ఇప్పటివరకూ మాన్సాస్ ట్రస్ట్లో జరిగిన అవకతవకలన్నిటినీ బయటకు లాగుతామన్న విజయసాయిరెడ్డి వ్యాఖ్యలతో తెలుగుదేశం పార్టీ నేతల్లో... ముఖ్యంగా విజయనగరం జిల్లాకు చెందిన పూసపాటి అశోక్గజపతిరాజు కూడా స్పందిస్తూ... అంతా సక్రమంగానే ట్రస్టు నడిచిందంటూ తాజాగా వెల్లడించారు. 1997 సంవత్సరంలో సింహాచలం దేవస్థానం భూములకు చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పట్టాల జారీలో జరిగిన అక్రమాలపైనా తాజాగా ప్రభుత్వం కోర్టులో కేసు వేసినట్లు తెలుస్తోంది. ఈ అక్రమాలూ బయటకొస్తే టిడిపికి చెందిన పలువురి నేతలపై చర్యలుంటాయంటూ వైసిపి నేతలు చెబుతున్నారు

సింహాచలం భూముల అక్రమాలపై ఈనెల 29న రాష్ట్ర ప్రభుత్వం చర్యలను ప్రారంభిస్తూ... దేవస్థానానికి గతంలో ఈవోగా పనిచేసిన రామచంద్రమోహన్ను సరెండర్ చేసింది. దేవాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారు. 2016లో ఈవోగా ఈయన విశాఖలో సింహాచలం దేవస్థానంలో పనిచేసి, తాజాగా రాష్ట్ర కమిషనర్ కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ -2గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈయనకు ప్రభుత్వం సడెన్ షాక్ ఇచ్చింది. 748 ఎకరాల భూ అవకతవకలపై విచారణ ప్రారంభించిన సంకేతాలను, ఆ అవకతవకలు జరిగిన సందర్భంగా ఈయన కూడా అక్రమాల్లో భాగస్వామ్యం అయినట్లు దేవాదాయశాఖ గుర్తించింది.

# సీజనల్ వ్యాధులతో జరాభద్రం

ఒంగోలు, జూలై 2, :వర్షాకాలం మొదలైంది. జాగ్రత్తగా ఉండకుంటే సీజనల్ వ్యాధులతో జేబులు గుల్ల చేసుకోవాల్సిందే. మనం పీల్చే గాలిలో మనుగడుకు మొట్టమొదటి అవసరమైన ప్రాణవాయువే కాక... ప్రాణాంతక వ్యాధులకు మూలమైన వైరస్లూ ఉంటాయి. అలాగే మనం నిత్యం జీవించే పరిసరాల్లోనే ఎన్నో జబ్బుల్ని వ్యాపింపజేసే కలుషిత వాతావరణమూ ఉంటుంది. రకరకాల పంటలనూ, ఫలాలనూ, పూలనూ కానుకగా రుతువులే... కొన్ని కష్టాలనూ తెచ్చిపెడతాయి. మొన్నటి వరకు ఎండలు ఉక్కుకి బిక్కిరి చేశాయి. జూన్ రెండో వారం నుంచి జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి. ఈ తరుణంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యశాఖ అధికారులు సూచిస్తున్నారు. గతేడాది జిల్లాలో డెంగ్యూ కేసులు 420, ఈ ఏడాది ఇప్పటి వరకు 6 డెంగ్యూ కేసులను గుర్తించారు. అప్రమత్తంగా లేకుంటే ఈ ఏడాది కూడా పారిశుధ్య లోపం డెంగ్యూ సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ సమయంలో దోమలు, ఈగలు, వైరస్, బ్యాక్టీరియా వ్యాప్తి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలే బెడద ఎక్కువ. స్రపజలపై ప్రతాపం చూపుతాయి. తగిన జాగ్రత్తలు తీసుకుంటే టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, డయేరియా. ఫైలేరియా, మెదడువాపు వంటి వ్యాధులను నిరోధించవచ్చు. వర్షకాలంలో వచ్చే వ్యాధులు, వాటిని నిరోధానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకొని అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కలుషిత నీటిని తాగడం, కలుషిత ఆహారం తినడంవల్ల డయేరియా ప్రబలే అవకాశం ఉంటుంది. వర్షాలకు ఇంటి పరిసరాలు చిత్తడిగా మారి ఈగలు పెరుగుతాయి. ఈగలు మనం తినే ఆహార పదార్థాలపై వాలి కలుషితం చేస్తాయి. దీంతో ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకకుండా పరిసరాల శుభ్రతను పాటించాలి. ఇంట్లోకి ఈగలు రాకుండా జాలీ వంటివి ఏర్పాటు చేసుకోవాలి. ఇంట్లో ఎక్కడ పడితే అక్కడ ఆహార పదార్థాలు, ద్రవపదార్థాలు పడేయకూడదు. వేడి పదార్థలను తినాలి. డెంగ్యూ ..ఈ వ్యాధి అన్ని సీజన్ల లో వచ్చినా వర్షాకాలం ప్రారంభంలో ఎక్కువగా వ్యాపిస్తుంది. ఇది 'ఏడీస్ ఈజిప్టు' అనే దోమ కుట్టడం వల్ల వస్తుంది. ఈ దోమ మంచినీటిలో పెరుగుతుంది. ఈ దోమ కుట్టిన పది రోజులకు వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన జ్వరం, తలనొప్పి డెంగ్యూ లక్షణాలు. వ్యాధిగ్రస్తులకు రక్తకణాలు తగ్గి పరిస్థితి విషమించే ముప్పు ఉంది. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే డెంగ్యూ సోకుండా చూసుకోవచ్చు ఇంట్లో కూలర్లు, పూలకుండీలు, రబ్బరు టైర్లు, పడేసిన కొబ్బరి చిప్పల్లో డెంగ్యూ దోమలు పెరుగతాయి. నీటి ట్యాంకుల్లోనూ ఉంటాయి. నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. మెదడువాపు వ్యాధి...వర్షాలు కురిసే సమయంలో ఈ వ్యాధి ప్రబలుతుంది. దీన్ని ' జపనీస్ ఎన్సెఫలైటీస్' అని కూడా పిలుస్తారు. ఇది పందుల నుంచి మనుషులకు వ్యాపిస్తుంది. ఇంటి చుట్టూ పందులు సంచరించినా, ఇళ్ల మధ్యలో పందులను పెంచినా ఈ వ్యాధి మనుషులకు సంక్రమిస్తుంది. జర్వం, మెదడులో వాపు సంభవించి కొన్ని సందార్భల్లో కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఈ వ్యాధి సోకకుం డా పందులు ఇంటి పరిసరా ల్లో తిరగకుం డా చూసుకోవాలి. మొదట ఇంటి పరిసరాల్లో మురుగు గుంతలు, బురద గుంతలు లేకుండా చూసుకోవాలి. ఒక వేల ఉంటే గుంతలను పూడ్చేయాలి. వేసవిలో తక్కువగా ఉండే దోమలు, వర్షాలు కురవడంతో వృద్ధి చెందుతాయి, 'ఆడ' ఎనాఫిలస్ దోమ వల్ల మలేరియా వస్తుంది. నీటి నిల్వల్లో ఇది పెరగుతుంది. ఈ దోమ కుట్టిన వారం రోజుల్లో వ్యాధి లక్షణాలు బయటపడతాయి. సాయంత్రం చలి జ్వరం వస్తుంది. ఇంటి అవరణం, పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఈ వ్యాధి సోకకుండా ఉండవచ్చు. ఫైలేరియా.. క్యూలెక్స్ దోమ కాటు వల్ల ఫైలేరియా వ్యాధి సంక్రమిస్తుంది. శరీరంలోని ఏ భాగానికైనా ఈ వ్యాధి సోకే అవకాశం ఉంది. ముఖ్యంగా మురుగునీరు నిల్వ ఉండే చోట ఈ దోమలు పెరుగతాయి. వానాకాలం ప్రారంభంలోనే నీటి నిల్వలు, మురుగునీటి నిల్వలు, బురదనీరు ఎక్కడపడితే అక్కడ నిల్వ ఉండడంతో ఈ దోమలు వృద్ధి చెందుతాయి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం వల్ల దోమల వృద్ధిని అరికట్టి ఈ వ్యాధి సోకుండా చూసుకోవచ్చు. ఎండాకాలం పోయి వర్షాలు కురుస్తున్నందున వైరస్ ప్రభావం ఎక్కువ ఉంటుంది. వైరస్ల వల్లే మనుషులు అనారోగ్యానికి గురవుతారు. దగ్గు, జలుబుతో మొదలై జ్వరం వస్తుంది. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉంటే వాంతులు, విరేచనాలు ఎక్కువై ప్రమాదం భారిన పడే అవకాశం ఉంది. వృద్ధుల్లో శ్వాసకోశ వ్యవస్థపై ప్రభావం పడుతుంది. ఆయాసం పెరిగి శ్వాస ఆడక ఇబ్బంది పడతారు. చిన్నపిల్లల్లో జ్వరం ఎక్కువగా వస్తే మూర్ఛపోయే అవకాశాలు ఎక్కువ. నిల్వ ఉన్న పదార్థలు తినకూడదు. ఇంటి అవరణంలో నిల్వకుండా జాగ్రత్తలుపాటించడం వల్ల వైరస్లు వ్యాపించవు. కలుషితమైన నీటిని తాగడం వల్ల కూడా శరీరంలోకి వైరస్ వ్యాపిస్తుంది.




స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహ క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేడ్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహ క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేడ్కరిజం. అంబేడ్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహ క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.

2. స్నేహ మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహ సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.

3.స్నేహ వాణి: స్నేహ క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.

4.స్నేహ మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.

5. స్నేహ స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.

6. స్నేహ టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.

7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.

8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.

9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రొడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.

10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.

11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.

12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.

13. స్నేహ హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.

14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్గా తయారు కావడం.

15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.

16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in



## భారీ ధరకు అమ్ముడుపోయిన
## 'మేజర్' హిందీ శాటిలైట్ రైట్స్..!



టాలెంటెడ్ యాక్టర్ అడవి శేష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ "మేజర్". 'గూఢచారి' ఫేమ్ శశి కిరణ్ తిక్కా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తెలుగు - హిందీ భాషల్లో ఒకేసారి చిత్రీకరిస్తున్న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. ఇప్పటికే 80 శాతం షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రాన్ని తిరిగి సెట్స్ పైకి తీసుకెళ్లడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తున్నారు.ఇప్పటికే విడుదలైన 'మేజర్' ప్రచార చిత్రాలు - ఫస్ట్ గ్లిమ్స్ - టీజర్ విశేష స్పందన తెచ్చుకున్నాయి. ఈ సినిమా టీజర్ యూట్యూబ్ లో మిలియన్ల కొద్దీ వ్యూస్ రాబట్టి అన్ని వర్గాల ప్రశంసలు అందుకుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా థియేట్రికల్ రైట్స్ మరియు శాటిలైట్ హక్కుల కోసం ఫాన్సీ ఆఫర్స్ వస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 'మేజర్' ఓవర్ సీస్ రైట్స్ మంచి ధరలకు అమ్ముడయ్యాయి. ఈ క్రమంలో హిందీ శాటిలైట్ రైట్స్ రూ.10 కోట్లు పలికినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.'మేజర్' సినిమా ముంబైలో జరిగిన 26/11 ఉగ్రవాద దాడులలో వీరమరణం పొందిన ఎన్ఎస్జి కమాండో మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ స్ఫూర్తిదాయకమైన జీవితం ఆధారంగా రూపొందుతోంది. భారతీయ ప్రేక్షకులు దేశభక్తి థీమ్ తో వచ్చే చిత్రాలను భాషతో సంబంధం లేకుండా ఆదరిస్తుంటారు. ఇప్పుడు 'మేజర్' కూడా దేశభక్తి ని చాటిచెప్పే యూనివర్సల్ థీమ్ తో వస్తున్న సినిమా కావడంతో బాలీవుడ్ బిజినెస్ సర్కిల్స్ లో సంచలనం సృష్టించింది.తెలుగు సినిమాలకు నార్త్ లో మంచి డిమాండ్ ఉండటం కూడా ఈ సినిమా హిందీ శాటిలైట్ బిజినెస్ భారీగా జరగడానికి మరొక కారణమని చెప్పవచ్చు. ఏదేమైనా 'మేజర్' మూవీ థియేట్రికల్ విడుదలకు ముందే అన్ని రైట్స్ క్లోజ్ అవుతాయనేది స్పష్టంగా తెలుస్తోంది. కాగా ఈ చిత్రంలో సందీప్ ఉన్నికృష్ణన్ పాత్రలో శేష్ కనిపించనున్నాడు. దీనికి అడవి శేష్ స్క్రిప్ట్ మరియు స్క్రీన్ ప్లే అందిస్తుండటం విశేషం.'మేజర్' చిత్రంలో శోభితా దూళిపాళ్ల - సైఈ మంజ్రేకర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రకాష్ రాజ్ - రేవతి - మురళీ శర్మ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. శ్రీ చరణ్ పాకాల ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. వంశీ పచ్చిపులుసు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మహేష్ బాబు %+వీదీ% ఎంటర్టైన్మెంట్ మరియు %ూయా% మూవీస్ సహకారంతో సోనీ పిక్చర్స్ ఫిల్మ్స్ ఇండియా "మేజర్" చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ నెలలోనే తిరిగి షూటింగ్ ప్రారంభమించి పెండింగ్ వర్క్ ఫినిష్ చేయనున్నారు. త్వరలోనే ఈ సినిమా తదుపరి విడుదల తేదీపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## వారసుని రాక అనేది
## 20 సంవత్సరాల ప్రేమ ప్రాజెక్ట్

టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ తన చిన్ననాటి స్నేహితురాలు ఉపాసన కామినేనిని ప్రేమించి వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. 2012లోనే ఈ జంట వివాహం జరిగింది. ఈ తొమ్మిదేళ్లలో చరణ్-ఉపాసన ఎవరికి వారు కెరీర్ పరంగా పూర్తి బిజీ జంట. ఉపాసన అపోలో హెల్త్ మ్యాగజైన్ సహా పలు సామాజిక కార్యక్రమాలతో బిజీగా ఉ ంటారు. మరోవైపు అపోలో ఆస్పత్రుల్లో కీలకమైన పదవిలోనూ ఉన్నారు. ఉపాసన ఆధ్యాత్మిక భావజాలం దానికి తోడు యోగా జిమ్ వంటి ఫిట్నెస్ అంశాలపై అపార పరిజ్ఞానం కలిగి ఉన్నారు. హెల్త్ అండ్ లైఫ్ స్టైల్ పై పలు యూట్యూబ్ చానెళ్లను మ్యాగజైన్ ని నిర్వహిస్తున్నారు.మరోవైపు రామ్ చరణ్ టాలీవుడ్ లో కెరీర్ పరంగా అంతే బిజీగా ఉన్నారు. ముఖ్యంగా పెళ్లి అనంతరం చరణ్ కెరీర్ పరంగా క్షణం తీరిక లేనంత బిజీ అయిపోయారు. వరుస సక్సెస్ లతో ఇప్పుడు మరింతగా బిజీ లైఫ్ ని లీడ్ చేస్తున్నారు. వృత్తిపరమైన వ్యాపకాలలో చరణ్ - ఉపాసన ఒకరితో ఒకరు పోటీపడుతున్నారని చెప్పాలి. ఇంత



బిజీలోనూ ఈ జంట వినోద విహారయాత్రల్ని విస్మరించరు.అయితే ప్రతిసారీ ఈ జంటకు ఎదురయ్యే ఒకే ఒక్క ప్రశ్న.. పిల్లలు కలిగేదెపుడు? ఆ ఆనందకర క్షణాల కోసమే తాము కూడా ఎదురు చూస్తున్నానని ఆ సమయం వస్తుందని చెబుతుంటారు. మెగాస్టార్ చిరంజీవి సైతం చరణ్ వారసుల రాక కోసం ఎంతో ఆత్రంగా వేచి చూస్తున్నామని పలుమార్లు నివేదించారు.తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఉపాసన దీనిపై ముచ్చటించారు. పిల్లలు కావాలని కోరుకుంటున్నామని.. సమయం వచ్చినప్పుడు ప్రతిదీ జరుగుతుందని ఉపాసన అన్నారు. ఇది మన జీవితంలో చాలా ముఖ్యమైనది. పిల్లలు ముఖ్యం కానీ.. ఇది 20 సంవత్సరాల ప్రేమ ప్రాజెక్ట్.. అని అన్నారు. మేం పిల్లలకు పూర్తిగా అంకితమవ్వాలి. దానికి అవసమైన జ్ఞానాన్ని పొందుతున్నాము. మా పిల్లలను అర్ధహృదయంతో పెంచడం మాకు ఇష్టం లేదు. ఈ గ్రహంలోకి ఒకరిని తీసుకువస్తుంటే మీ చుట్టూ ఉన్న అన్ని పరిస్థితుల గురించి తెలుసుకోవాలి. ఆ పిల్లవాడిని బాగా పెంచుకోవాలి అని తెలిపారు.ఇది మనం అంకితం చేయాల్సిన 20 సంవత్సరాల ప్రేమ ప్రాజెక్ట్ అవుతుంది. కాబట్టి సమయం వచ్చినప్పుడు అది జరుగుతుంది. మనం మానసికంగా శారీరకంగా సిద్ధంగా ఉండాలి అని అన్నారు. కొంత విచారం ఉందని ఉపాసన అన్నారు. ఒకరిని ప్రపంచంలోకి తీసుకురావడం మాకు నిజంగా విలువైనది. కాబట్టి మేము పూర్తిగా సిద్ధంగా ఉండాలని కోరుకుంటున్నాము.. అని అన్నారు.



## కీర్తి సురేష్ ఎఫెక్ట్.. హిట్ మూవీ కంటే
# ఫ్లాప్ మూవీకి రేటింగ్ ఎక్కువ



ఎంత పెద్ద స్టార్ సినిమా అయినా కంటెంట్ ఉంటేనే నడుస్తుంది. థియేటర్లలో వసూళ్లు దక్కించుకోవాలంటే సూపర్ స్టార్ మూవీ అయినా ఖచ్చితంగా మంచి కంటెంట్ ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేసే ఫ్యామిలీ ఎలిమెంట్స్ ఉండాల్సిందే. అప్పుడే థియేటర్లలో కోట్ల వర్షం కురుస్తుంది. కాని శాటిలైట్ విషయానికి వస్తే స్టార్ కాస్ట్ అనుసారంగానే రేటింగ్ వస్తుంది. థియేటర్లలో ఆకట్టుకోలేని సినిమా లు కూడా బుల్లి తెర పై మంచి రేటింగ్ సాధించిన దాఖలాలు చాలా ఉన్నాయి. ఉదాహరణకు మహేష్ బాబు నటించిన అతడు మరియు ఖలేజా లు థియేటర్లలో నిరాశ పర్చినా కూడా బుల్లి తెరపై ఇప్పటికి మంచి రేటింగ్ ను దక్కించుకుంటూనే ఉంటుంది.కారణం మహేష్ బాబు మరియు త్రివిక్రమ్ అనడంలో సందేహం లేదు. ఇద్దరి కాంబోకు ఒక మంచి బజ్ ఉంది. అందుకే ఆ సినిమా లను ఇప్పటికి కూడా చూస్తూనే ఉన్నారు. ఇంకా కొన్ని సినిమా లు కూడా టీవీల్లో పదుల సార్లు వచ్చినా కూడా మంచి రేటింగ్ వస్తూ ఉంటుంది. ఈ ఏడాది ఆరంభంలో విడుదల అయిన నితిన్.. కీర్తి సురేష్ రంగ్ దే సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చింది. పెద్దగా ఆకట్టుకోలేక పోయిన రంగ్ దే ఇటీవల జీ తెలుగు లో టెలికాస్ట్ అయ్యింది. ఈ సినిమాకు 7.22 రేటింగ్ దక్కింది. ఇతర పెద్ద సినిమాలతో పోల్చితే ఈ రేటింగ్ తక్కువే అయినా నితిన్ సినిమా ల్లో ఇది భారీ రేటింగ్ మూవీగా చెప్పుకోవచ్చు.గత ఏడాది విడుదల అయిన కొన్ని సినిమాల్లో భీష్మ ఒకటి. వెంకీ కుడుముల దర్శకత్వంలో రూపొందిన ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. గత ఏడాది సూపర్ హిట్ జాబితాలో భీష్మ చోటు దక్కించుకుంది. అలాంటి భీష్మ కు బుల్లి తెరపై మొదటి సారి టెలికాస్ట్ చేసిన సమయంలో అటు ఇటుగా 6.5 రేటింగ్ మాత్రమే వచ్చింది. భీష్మ కంటే ఇప్పుడు రంగ్ దే సినిమాకు ఎక్కువ రేటింగ్ రావడం ఇండస్ట్రీ వర్గాల వారు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రంగ్ దే సినిమాకు అత్యధిక రేటింగ్ వచ్చిన విషయంలో ఎవరికి తోచిన విశ్లేషణ వారు చేస్తున్నారు. ముఖ్యంగా చాలా మంది కూడా రంగ్ దే సినిమా లో నితిన్ కు జోడీగా కీర్తి సురేష్ నటించడం వల్లే ఆ స్థాయి రేటింగ్ వచ్చిందని అంటున్నారు. మహా నటి తర్వాత ఆమె క్రేజ్ విపరీతంగా పెరిగింది.ఆమె నటించిన సినిమాలు అన్ని కూడా బుల్లి తెరపై ఫ్యామిలీ ఆడియన్స్ లో ఉన్న ఇమేజ్ కారణంగా మంచి రేటింగ్ ను దక్కించుకుంటున్నాయి. రంగ్ దే సినిమా లో కీర్తి సురేష్ నటించడం వల్లే అంత రేటింగ్ సాధించిందని కొందరి అభిప్రాయం. మరి కొందరు మాత్రం రంగ్ దే సినిమా ను థియేటర్లలో చూసే వీలు ఎక్కువ మందికి దక్కలేదు. పైగా జీ తెలుగు లో ఆ సినిమా టెలికాస్ట్ అయిన సమయంలో ఇతర ఛానెల్స్ లో క్రేజీ మూవీస్ ఏమీ లేవని అందుకే ఆ రేటింగ్ దక్కించుకుని ఉంటుందని అంటున్నారు. లాక్ డౌన్ టైమ్ అవ్వడం వల్ల ప్రతి సినిమాకు కూడా మంచి టీఆర్పీ రేటింగ్ వస్తుందని మరి కొందరి విశ్లేషణ. మొత్తానికి నితిన్ రంగ్ దే బుల్లి తెరపై మంచి ప్రభావం అయితే చూపించింది.

## సకుటుంబ సపరివార సమేతంగా..!



అందాల రాక్షసి సినిమాతో హీరోగా పరిచయమైన రాహుల్ రవీంద్రన్ ఆ తర్వాత దర్శకుడిగానూ రంగ ప్రవేశం చేసిన సంగతి తెలిసిందే. సుమంత్ కథానాయకుడిగా చి.ల.సౌ అనే ప్రశంసలు పొందిన చిత్రాన్ని తెరకెక్కించారు. ఆ తర్వాత వెంటనే కింగ్ నాగార్జున లాంటి పెద్ద స్టార్ అవకాశం ఇచ్చారు. మన్మధుడు సీక్వెల్ ని ఆఫర్ చేసినా కానీ ఆశించిన విజయం దక్కలేదు. రాహుల్ రేర్ ఛాన్స్ ని సద్వినియోగం చేసుకోవడంలో తడబడ్డారు.ప్రస్తుతం నటుడిగా బిజీ అవుతున్నారు. నాని శ్యామ్ సింఘరాయ్‌లో ఓ ఆసక్తికర పాత్రను పోషిస్తున్నాడని సమాచారం. అలాగే ది గ్రేట్ ఇండియన్ కిచెన్ రీమేక్ లోనూ అతడు నటిస్తున్నాడు. ప్రస్తుతానికి దర్శకుడిగా గ్యాప్ వచ్చినా నటుడిగా కెరీర్ ని సాగించే ప్లాన్ లో ఉన్నాడని అతడి అడుగులు చెబుతున్నాయి.తాజాగా రాహుల్ రవీంద్రన్ తన ఫ్యామిలీ ఫోటోని షేర్ చేయగా అది వైరల్ గా మారింది. తన కుటుంబీకులందరితో సకుటుంబ సపరివార సమేతంగా.. ఫ్రేమ్ ఎంతో కలర్ ఫుల్ గా కనిపిస్తోంది. రాహుల్ రవీంద్రన్ ప్రముఖ గాయని డబ్బింగ్ కళాకారిణి చిన్మయి భర్త అన్న సంగతి తెలిసిందే. సమంత- త్రిష సహా టాప్ స్టార్లకు తన గాత్రాన్ని చిన్మయి దానమిచ్చారు.

## "సలార్" నుంచి
## మరో లీక్ వచ్చిందా.?




ప్రస్తుతం పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ హీరోగా చేస్తున్న సాలిడ్ పాన్ ఇండియన్ చిత్రాల్లో సెన్సేషనల్ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శత్వంలో ప్లాన్ చేసిన బిగ్గెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "సలార్". భారీ అంచనాలను సెట్ చేసుకున్న ఈ చిత్రం ఆల్రెడీ ఒక షెడ్యూల్ ని కంప్లీట్ చేసుకుంది.ఇక ఇదిలా ఉండగా రెండో షెడ్యూల్ కూడా ఇంకొన్ని వారాల్లో మొదలు కానుండగా ఈ చిత్రంపై మరో లీక్ వచ్చినట్టుగా తెలుస్తుంది. గతంలో కూడా ఈ చిత్రం ఫస్ట్ షెడ్యూల్ లోనే ఓ మేకింగ్ వీడియో బయటకి రాగా ఇప్పుడు కూడా మరో క్రేజీ సీక్వెన్స్ పై వచ్చినట్టు తెలుస్తుంది.ఫస్ట్ లుక్ లో చూపిన డ్రెస్సింగ్ లోనే ఓ బైక్ మీద ప్రభాస్ కనిపిస్తున్న ఫోటోలు మరియు వీడియో సోషల్ మీడియాలోనే వైరల్ అవుతున్నాయి. పైగా ఎగ్జైట్మెంట్ తో ప్రభాస్ ఫ్యాన్స్ కూడా షేర్ చేసుకుంటున్నారు. మరి మేకర్స్ ఈ లీక్స్ పై మరింత జాగ్రత్త వహిస్తే బెటర్.. ఇక ఈ చిత్రానికి కేజీయఫ్ టెక్నికల్ టీం నే పని చేస్తుండగా హొంబలే నిర్మాణ సంస్థ వారు భారీ బడ్జెట్ తో తెరకెక్కిస్తున్నారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com